జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 303 విశాఖపట్నం శుక్రవారం 30 జూన్2023 8 పేజీలు వెల : 5.00

# పూరి గుడిసె లేని ఊరిని చూసినప్పుడే...

## 75 ఏళ్ల స్వాతంత్రానికి సార్థకత

## ఘనంగా కటికల కాంతమ్మ ఎడ్యుకేషనల్ సొసైటీ 24వ వార్షికోత్సవం...

**సమన్యాయమే లక్ష్యంగా త్వరలో ప్రజల ముందుకు రానున్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి...**

**జీవించి ఉన్నప్పుడే తల్లిదండ్రులను పిల్లలు సన్మానించుకునే పరిస్థితి రావాలి...**

**బహుజన హక్కుల సాధనకు పార్స్ నాంది పలుకుతుంది...**

**వార్షికోత్సవ సభలో పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు...**

**కీ.శే. కటికల రామకోటి పేరు మీద పోస్టల్ స్టాంప్ విడుదల**











బాపట్ల (ప్రజాపాలన ప్రతినిధి):కీ.శే. కటికల రామకోటి 24 వ వర్ధంతి సందర్భంగాకీ.శే.కటికల కాంతమ్మ ఎడ్యుకేషనల్ సొసైటీ,స్నేహ క్లబ్–బాపట్ల వారి 24 వ వార్షికోత్సవ వేడుకలు బాపట్ల లోని సూర్యకాళి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్) బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ ఉప్పాల మురళీ గౌడ్ అధ్యక్షత వహించగా,పార్స్ నేషనల్ కన్వీనర్, స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ డా. కటికల శివభాగ్యరావు ఐ ఆర్ ఎస్ (వి ఆర్ ఎస్ ), కటికల వెంకటరావు ఐ డి ఎ ఎస్ , కంట్రోలర్ ఆఫ్ డిఫెన్స్ అకౌంట్స్, జమ్మూకాశ్మీర్, కటికల రాంబాబు డి ఈ ఎఫ్ పంచాయితీరాజ్, కటికల క్రాంతికుమార్ స్నేహ గ్రూప్ ఎండి, కుటుంబ సభ్యులు అందరికి ఆహ్వానం పలుకగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఉప్పాల మురళీ గౌడ్,పార్స్ గౌరవ సలహాదారు తట్టి అర్జునరావు యాదవ్,రిటైర్డ్ జడ్జి బి. వినయ్ కుమార్ ,పార్స్ అడ్వయిజరీ బోర్డు జి. ఉమామహేశ్వరరావు, **(మిగతా 2లో..)**

## కేబినెట్ విస్తరణ వార్తల వేళ..
## జులై 3న మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రి మండలి భేటీ..



దిల్లీ: త్వరలో కేంద్ర మంత్రివర్గంలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టే అవకాశమున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది..ఈ క్రమంలోనే జులై 3న ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రి మండలి భేటీ జరగనుండటం ఈ వార్తలకు మరింత బలం చేకూర్చినట్లయింది.వచ్చే సోమవారం (జులై 3న) ప్రధాని మోదీ.. కేంద్ర మంత్రి మండలితో సమావేశం నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రగతి మైదాన్‌లో కొత్తగా నిర్మించిన కన్వెన్షన్ సెంటర్‌లో ఈ భేటీ జరగనున్నట్లు తెలుస్తోంది. కాగా.. బుధవారం అర్ధరాత్రి ప్రధాని మోదీ తన నివాసంలో భాజపా సీనియర్ నేతలతో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికలకు అమలు చేయాల్సిన వ్యూహాలతో పాటు మంత్రిమండలిలో మార్పులు గురించి కూడా ఇందులో చర్చించినట్లు సమాచారం. దీంతో త్వరలోనే కేబినెట్‌లో భారీ మార్పులు జరగనున్నట్లు వార్తలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే కేంద్ర మంత్రులతో ప్రధాని సమావేశం కానుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుతమున్న మంత్రుల్లో కొందరికి ఉద్వాసన పలికి.. కొత్తవారికి చోటు కల్పించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది..

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన సిఎం, గవర్నర్



అమరావతి బ్యూరో : ముస్లిం సోదరుల త్యాగనిరతిని, ధర్మ నిబద్ధతను చాటే పండగే బక్రీద్ అని రాష్ట్ర గవర్నరు అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి వైఎన్ జగన్‌మోహన్‌రెడ్డి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మనకు కలిగిన దానిని సాటి వారితో కలిసి పంచుకోవాలని చెప్పే గొప్ప మానవతా వాదాన్ని చాటే బక్రీద్ పండగను, భక్తి ప్రవృత్తులతో జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా, రాగద్వేషాలకు అతీతంగా బక్రీద్ నిర్వహించుకుంటారన్నారు. ఈ మేరకు బుధవారం వారు వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు.

విధి నిర్వహణలో, సామాజిక సేవలో మీ జ్ఞానాన్ని, అనుభవాన్ని అందరితో కలిసి పంచుకుని పలువురికి స్ఫూర్తిగా, ఆదర్శంగా నిలిచి, హెచ్.పి.సి.ఎల్. లో డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా 39.75 సం॥లు అవిశ్రాంతంగా విధులు నిర్వహించి, నేడు పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా ఇవే మా

హృదయపూర్వక శుభాకాంక్షలు



శ్రీమతి & శ్రీ కొమరిక వెంకటేశ్వర్లు గారు
Deputy General Manager –Hindustan Petroleum CorporationLtd, Visakhapatnam .
General Secretary Sneha club , an international charitable organisation. HQO based at Vizag

మీ భావి జీవితం ఆయురారోగ్యాలతో... సామాజిక సేవాతత్పరతతో ఆనందంగా సాగాలని మనసారా కాంక్షిస్తూ...

హెచ్.పి.సి.ఎల్. సిబ్బంది, విశాఖపట్టణం

అభినందనలతో...

స్నేహ క్లబ్, విశాఖపట్నం


అఖిల (కుమార్తె)


ఆకాష్ (కుమారుడు)

# పూరి గుడిసె లేని ఊరిని చూసినప్పుడే...

## 75 ఏళ్ళ స్వాతంత్రానికి సార్ధకత















(మొదటి పేజీ తరువాయి)

పార్స్ ఫ్యామిలీ ప్రొటెక్షన్ సేవా విభాగం, ఎ.పి. స్టేట్ ప్రెసిడెంట్, కేంద్ర కమిటీ మెంబర్ సాల్మన్ రాజు శూద్ర,గుమ్మడి మనోరంజన్ CEO, స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్,డి ఎస్ పి , ఎ.పి. స్టేట్ స్పోక్స్ పర్సన్ కటికల రవికుమార్,నమ్మి అప్పారావు యాదవ్, యం. పిచ్చయ్య , పార్స్ కేంద్ర కమిటీ సభ్యురాలు శ్రీమతి యం. పద్మశర్మ, పార్స్ సెంట్రల్ వర్కింగ్ నెంబర్ డా. కందుల చందుయాదవ్, ఏపీ స్టేట్ కోఆర్డినేటర్ డా. పి. పరమశివన్, పార్ట్స్ స్టేట్ కోఆర్డినేటర్ ఎ. బలరామ్, దాసరి శ్యామ్ లివింగన్,షంషేర్ సయ్యద్,డి.కె. వి. ప్రకాష్ ,కందుల సాంబశివరావు గౌడ్,మేడిబోయిన గంగా యాదవ్ లు పాల్గొన్నారు. మొదట కీ.శే. కటికల రామకోటి కాంతమ్మల, మరియు పూలే అంబేద్కర్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేయగా, సాల్మన్ రాజు శూద్ర, గుమ్మడి మనోరంజన్ పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు.సభికులను అందరిని పరిచయం చేసిన అనంతరం పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ మనిషి జీవిత కాలం నేడు అరవై, డెబ్బై ఏళ్ళు మాత్రమే నని, ప్రతీ మనిషి తను జీవించిన కాలంలో సమాజానికి ఉపయోగ పడేలా ఏం చేశామో అని పునరాలోచించుకోవాలన్నారు. నాడు పూలే అంటే ఎవరో తెలియ కుండానే పూలే ఆశయాలు మెచ్చి ఆయనను అంబేద్కర్ లాంటి మహానుభావుడు గురువుగా భావించారని గుర్తు చేశారు.నేడు 24 వ వార్షికోత్సవం జరుపుకుంటున్నామని ఈ 24 ఏళ్లలో ఏం సాధించామో ఒక్కసారి ఆలోచించాలి అన్నారు.తాను తన తల్లిని బాల్యంలోనే కోల్పోయానని, మా తండ్రి రామకోటి మమ్మల్ని కష్టపడి పెంచారన్నారు.గత 24 ఏళ్లుగా తన తల్లి కటికల కాంతమ్మ పేరు మీదుగా ప్రతీ బహుజనుడి పిల్లలు చదువుకోవాలని స్నేహ సంస్థలు ఏర్పాటు చేసి వారి విద్యకు తోడ్పాటు అందిస్తున్నామన్నారు.బహుజనులు అంటే ఎస్ సి, ఎస్ టి, బీసీ, మైనార్టీ లు మాత్రమే కాదని అన్ని కులాలలో, మతాలలో ఉన్న నిరుపేదలు, దేశాభివృద్ధిని కాంక్షించే వారే బహుజనులు అన్నారు.ప్రతీ ఒక్కరికి సమాన హక్కులు సాధించుకున్న రోజునే నిజమైన దేశాభివృద్ధి జరిగినట్లు అన్నారు.తాము కష్టపడి తమ పిల్లల్ని గొప్ప చదువులు చదివిస్తున్న తల్లిదండ్రులను, తాగుబోతులుగా ఉండే స్థాయి నుండి మద్యం మానేసిన వారిని, ఆదర్శ రైతులను గత కొన్నేళ్లుగా సన్మానిస్తున్నామన్నారు.ప్రజల అభివృద్దే దేశాభివృద్ధి కానీ మాటల్లో దేశాభివృద్ధి ఉండదన్నారు.పిల్లలు తల్లిదండ్రులను సన్మానించుకునే పరిస్థితులు రావాలన్నారు. పోటీ పరీక్షల కోసం ఎన్నో పుస్తకాలు పంచామని ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయని ఆత్మ విమర్శ చేసుకొని, పొరపాట్లను దిద్దుకుంటూ ముందడుగు వేయాలన్నారు. 16 కాలేజీ లు ఏర్పాటు చేసి లక్షల మందిని చదివించి ఉద్యోగం సంపాదించేలా చేసిన తట్టి అర్జున్ రావు లాంటి, సమాజ సేవ ద్వారా పలువురి అభివృద్ధికి తోడ్పాటు అందించారన్నారు. ఎన్నో ఉద్యమాల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేస్తున్న నమ్మి అప్పారావు లాంటి వారి అనుభవాలు భవిష్యత్తు తరాలకు ఉపయోగ పడాలన్నారు.ప్రతీ ఒక్క బహుజనుడు లక్షాధికారి కావాలన్నదే తన కోరిక అని అన్నారు.ప్రతీ పేద వాడికి కష్టపడే తత్త్వం ఉందని, పని కల్పిస్తే ప్రతీ బహుజనుడు ఒక సొంత ఇంటివాడు కాగలడన్నారు.పూరి గుడిసె లేని ఊరిని చూసినప్పుడే 75 ఏళ్ళ స్వాతంత్ర్యం కు సార్ధకత అన్నారు.ప్రతీ పేదవాడిని ప్రభుత్వమే చదివించాలని, ఉద్యోగానికి, వ్యాపారానికి చేయూతను అందివ్వాలని తెలిపారు.బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా,బీసీ ని ముఖ్యమంత్రి చేయడం కోసం పార్స్ ఆధ్వర్యంలో త్వరలో పోరాటం ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.అన్ని కులాల వారిని ఏకతాటి పైకి తెచ్చి మనకు రావాల్సిన నిధులను, మన హక్కులను సాధించుకుందామన్న తపన తో నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించబోతున్నామని , మాస్టర్ కీ ఛానల్, స్నేహ టీవి, ప్రజాపాలన జాతీయ తెలుగు దినపత్రిక అందులో భాగమే అని అన్నారు. పేద ప్రజల్ని ఒక ఎం ఎల్ ఎ గా చేసే బాధ్యత పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి దే అన్నారు. సేవాతత్పరత బహుజనులలోనే ఎక్కువ అని,రానున్న పదేళ్లలో ఎన్ జి ఒ ల అవసరం లేకుండా ప్రభుత్వమే అందరికీ సహాయకారిగా ఉండాలన్నారు.

**ఈ సందర్భంగా తట్టి అర్జున్ రావు మాట్లాడుతూ ...**

తొమ్మిది నెలల్లో రానున్న యుద్దాన్ని ఎదుర్కొనేందుకు శక్తి యుక్తులు సమకుర్చుకోవాలన్నారు.పుస్తకం లేకుండా చదువు ఆగకూడదని తన పిల్లలను చదివించి గొప్ప స్థాయికి తెచ్చిన రామకోటి గారి స్ఫూర్తి తో ప్రతీ ఒక్కరు తమ పిల్లలను చదివించాలన్నారు.తన తండ్రి చదువుకోకున్నా తనని చదివించబట్టే తాను ఇన్ని విద్యా సంస్థలను ఏర్పాటు చేశానని,ఎన్నో ఏళ్లుగా 64 సేవా సంస్థలను ఏర్పాటు చేసి పేద ప్రజలకు సేవ చేస్తున్న శివ భాగ్యారావుకు ధన్యవాదాలు తెలియజేశారు.అన్ని కులాల కలయికతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి అనే తాడును ఏర్పాటు చేస్తే దానితో ఎటువంటి వారినైనా బందించవచ్చని అన్నారు.

**నమ్మి అప్పారావు మాట్లాడుతూ ...**

రానున్న ఎన్నికలలో బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ఏర్పడ్డ పార్స్ కు అందరూ మద్దత్తు ఇవ్వాలని కోరారు.

పలు సాంస్కృతిక కార్యక్రమాలతో సభికులను చిన్నారులు అలరించారు. ఈ కార్యక్రమంలో పలువురిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులను, విశ్రాంత ఉపాధ్యాయులను, డిగ్రీలోని ప్రతిభావంతులకు, ఉత్తమ తల్లిదండ్రులకు , కష్టపడి పొలము సంపాదించిన రైతుకు రైతు పుష్కారము మొదలగు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి సేవ చేసిన వారికి వారికి పలు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ కీ టివి ఏపీ ఇన్ఛార్జి గురజాల శ్రీనివాస్, డా. కాగిత వర ప్రసాదరావు, కాగిత సుందర దాస్,పరాన్ రాజేష్, కటికల మోషే,యేపూరి భూపతి రావు,మార్పు ఆనంద్ కుమార్,ఏకసిరి నరసింహారావు,చల్లా వెంకటేష్,మన్యం నతానియేల్,షేక్ తాజుద్దీన్,కాగిత శామ్యూల్,పి. వి. జె. రామారావు,రామిశెట్టి శ్రీనివాసులు,పి.వి. నాగ ఫణీంద్ర కుమార్, రుద్రపాటి శోభాచంద్,దేవరకొండ ప్రసాదరావు,తాళ్ళూరి రజనీకాంత్,పి. సుధాకర్, సలాలుద్దీన్,శ్రీమతి గురజాల రమా శ్రీనివాస్,అమిరిశెట్టి శ్రీధర్,చేజెర్ల సతీష్,కాండ్రు సురేష్,దేవరపల్లి చెంచుబాబు,నందలూరి శ్రావణ్ కుమార్,వీరమల్లు చెన్నారావు,పి.రంజిత్ కుమార్,ఘంటా శంకరరావు, గండికోట రాంబాబు,ఉప్పాల వీరాస్వామి,సూరగాని రాజశేఖర్,చీమలదిన్నె నారాయణ, వక్కలగడ్డ నాగబాబు,దాసి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.









# దళారీ వ్యవస్థ లేకుండా వాలంటీర్లు ద్వారా నేరుగా ప్రజలకే గడప గడపకు పాలన అందిస్తున్నాం







పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 29 (ప్రజాపాలన ప్రతినిధి)వైయస్ జగన్ ను నేరుగా ఎదుర్కొనే ధైర్యం చంద్రబాబుకు లేదు అని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నరసరావుపేట పట్టణంలోని 5వ వార్డ్ లో డాగోపిరెడ్డి చేతుల మీదగా పార్టీ నేతలతో మరియు మున్సిపల్ సిబ్బందితో కలిసి 5 వార్డుల్లోని సీ.సీ రోడ్డు, సైడ్ డ్రైనేజీలు, బోరింగ్లు, కల్వర్టుల, పలు శంకుస్థాపన కార్యక్రమములు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పలు మరమత్తు చేయవలసిన పనులను పరిశీలించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా 20 లక్ష రూపాయల మంజూరైన నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు గౌరవ శాసనసభ్యులు డా. గోపి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. జగన్ మోహన్ రెడ్డి పరిపాలన పై ప్రజలు అభిప్రాయం అడగగా వాలంటీర్లు సచివాలయం సిబ్బంది ద్వారా లంచం లేకుండా నేరుగా పథకాలు అందించడం ప్రభుత్వ అధికారులు మా వద్దకే రావడం చాలా బాగుందని మరల ముఖ్యమంత్రిగా జగన్ నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మీరే రావాలని సంతోషం తో వారి అభిప్రాయం చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం లా మాటలతో కోటలు కట్టడం కాకుండా కులం మతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష దళారీ వ్యవస్థ లేకుండా వాలంటీర్ లు ద్వారా నేరుగా ప్రజలకే గడప గడపకు పాలన అందించడం జరుగుతుంది అని పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే జగనన్న లక్ష్యం అని ప్రజలంతా జగనన్న వైపే ఉన్నారని 2024లో రాబోయేది వైసిపి ప్రభుత్వం అని అన్నారు. పలు కారణాలు చేత అందని సంక్షేమ పథకాలు జగనన్న సురక్ష కార్యక్రమం లో పరిష్కారం చేసి అందేలా చేయడం జరుగుతుందని డా. గోపిరెడ్డి లబ్ధిదారులతో చెప్పడం జరిగింది. సమస్యలు విన్న త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులుకు డా. గోపిరెడ్డి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుల ఏ బ్రా , పంగులూరి విజయకుమార్, మల్లెల అశోక్ న్యాయవాది, కాల్వ రవి, కార్యకర్తలు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, వివిధ వార్డు ఇంచార్జ్ లు మునిసిపల్ సిబ్బంది మరియు వార్డు సచివాలయ సిబ్బంది విద్యుత్ అధికారులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## త్యాగాలకు ప్రతీక బక్రీద్ : ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ జూన్ 29 ప్రజా పాలన ప్రతినిధి: బక్రీద్ ప ర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ప్రార్థన లో స్థానిక ఎమ్మెల్యే మనిద్దరి జగన్మోహన్ రావు పాల్గొ ని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మదీయ ముఖ్య పండుగలో బ క్రీద్ ఒకటని, దైవారాధన విశిష్టతను ప్రచారం చేసే ని మిత్తం ఒక మహనీయుడు చేసిన నిరుపమాన త్యాగ శీలతకు ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, ముతవల్లి ఖాజా మొహిద్దిన్, కౌ న్సిలర్లు పాకాలపాటి కిరణ్, యాకుబ్ అలీ, తానూరి రాము, రాటకొండ కోటేశ్వరరావు తదితరులు పాల్గొ న్నారు

## తొలి ఏకాదశి పురస్కరించుకొని వేదాద్రి కి పోటెత్తిన భక్త జనం





వేదాద్రి జూన్ 29 ప్రజాపాలన ప్రతినిధి: గురువారం తొలి ఏకాదశి పురస్కరించుకొని వేదాద్రి లక్ష్మీనర సిం హస్వామి దేవస్థానానికి భక్తులు పోటెత్తారు ఈ పం డుగను పురస్కరించుకొని ఈవో హేమలతదేవి భక్తు లకు కావలసిన సకల సౌకర్యాలను ఏర్పాటు చేసిన ట్లు ఆమె ఒక ప్రకటనలో తెలిపారుతొలి ఏకాదశి ప ర్వదినము సందర్భంగా భక్తులు తెల్లవారుజామునే విచ్చేసి కృష్ణానదిలో పుణ్య స్నానములు ఆచరించి అధిక సంఖ్యలో శ్రీ స్వామి వారిని దర్శించుకొని తీర్థ, ప్రసాదములు స్వీకరించడం జరిగింది. స్వామి వారి భక్తుడు అశోక్ కుమార్ ఉదయం అల్పాహారం మరి యు మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేసియున్నా రు అలాగే దేవస్థానము తరుపున కూడా భక్తులకు లోటు లేకుండా అన్నదానము, మంచి నీటి సౌక ర్య ములు ఏర్పాటు చేయడమైనది. బ్రహ్మోత్సవములకు వేసిన చలువ పందిళ్ళు ఉంచుట, దేవాలయము మొ త్తం మామిడి తోర్నపాకు, కొబ్బరి మట్టలతో అందంగా అలంకరించారుఈ కార్యక్రమములు అన్ని దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త . ఇందిరాదత్తు అధ్వర్యంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారిణి హేమలత దేవి పర్యవేక్షణలో జరిగినవి.

## కూలిన వంతెనను పరిశీలించిన పొత్తూరి



మొగల్తూరు, జూన్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం నియోజకవర్గంలోని మొగల్తూరు మండలం జగన్నాథపురం గ్రామంలో పంటకాలువపై ఉన్న వంతెన కూలిన కారణంగా రాకపోకలు నిలిచిపోయి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు గురువారం గ్రామాన్ని సందర్శించి కూలిన వంతెనను పరిశీలించారు. వంతెన కూలిన కారణంగా రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడిందని గ్రామ ప్రజలు పొత్తూరి రామరాజుకు తెలపగా ఆయన తక్షణమే స్పందించి ఫోన్ ద్వారా ఉన్నతాధికారులకు వంతెన విషయాన్ని వివరించి తక్షణమే వంతెన నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు జోగి పండు, జక్కంశెట్టి బాలాజీ, విప్పర్తి వెంకటేశ్వరరావు, శ్యామ్ కుమార్ రాజు, జక్కంశెట్టి వెంకటేశ్వరరావు, జక్కంశెట్టి ఏడుకొండలు, భూపతి బాబ్జి, తిరుమాని హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి నియోజకవర్గం ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేను ముందుంటా: పులవర్తి నాని



తిరుపతి జిల్లా, ప్రజాపాలన న్యూస్: తిరుపతి రూరల్ మండలం, పేరూరు పంచాయితీ, స్టాఫ్ క్వార్టర్స్, గౌతమ్ నగర్ నుంచి చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, పులివర్తి నాని గారు చేపట్టిన "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" 36వ రోజు కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో పులివర్తి నాని గారు మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేను ముందుండి ఆదుకుంటానని, నాకు ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని ప్రజలని కోరుతూ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు పులివర్తి నాని గారికి బ్రహ్మరథం పట్టారు.



మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. పులివర్తి నాని గారు సమస్యలు సేకరిస్తూ, భరోసా కల్పిస్తూ, ముందుకు సాగుతూ తన ప్రచారాన్ని కొనసాగించారు

## ఘనంగా మోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు



తిరుపతి జిల్లా, పాకాల మండలం, ప్రజాపాలన న్యూస్: గురువారం పాకాల మండల కేంద్రంలో యువ నాయకులు 2024 చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా పాకాల ఆర్టీసీ బస్టాండ్ నందు గల వైయస్సార్ విగ్రహం వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా, భారీఎత్తున బర్తడే కేక్ కట్ చేసి జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ అక్కడికి విచ్చేసిన ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నంగా నరేష్ రెడ్డి. ఎంపీపీ లోకనాథం. ZPTC పద్మజా రెడ్డి .సింగల్ విండో చైర్మన్ %చీ% మునీశ్వర్ రెడ్డి. కార్పొరేషన్ డైరెక్టర్ రఘుపతి .డివిజన్ అధ్యక్షులు. %వీ% హరి ప్రసాద్ రెడ్డి. కపిలేశ్వర్ రెడ్డి. భాస్కర్ నాయుడు. ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కన్వీనర్లు, బూత్ ఇన్చార్జీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## పిఏసిఎస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు, చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు





నందిగామ జూన్ 29 ప్రజా పాలన ప్రతినిధి: మండ లంలోని రాఘవాపురం గ్రామంలో ప్రాథమిక వ్యవసా య సహకార పరపతి సంఘాన్ని కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావుతో కలిసి శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రా వు గురువారం ప్రారంభించారు అనంతరం రైతులకు సొసైటీ ఖాతా పుస్తకాలను అందజేశారు ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తున్న రైతాంగానికి ఉ పయోగపడే వి ధంగా ప్రభుత్వ రంగ సేవలు అందుబాటులోకి తెచ్చే లా రైతు సహకార వ్యవస్థలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతోనే మూతబడిన రాఘవాపురం సొసైటీని తి రిగి ప్రారంభిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రైతుల మరియు బడుగు జీవుల సంక్షేమ అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాలు రూపొందిం చి అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. పెద్ద ఎత్తున అప్పుతో 25 సంవత్సరాల క్రితం మూతబడిన రాఘ వపురం సొసైటీని తిరిగి ప్రారంభించాలని కోరిన వెం టనే స్పందించి రైతులపై భారం తగ్గిస్తూ సేవలు పునః ప్రారంభించేలా చర్యలు చేపట్టిన చైర్మన్ తన్నీరు నాగే శ్వరరావుకి పాలకమండలి సభ్యులకు ప్రత్యేక ధన్య వాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కేడీసీసీబీ చైర్మన్ తన్నీరు మాట్లాడుతూ గతంలో ఎ న్నడూ లేని విధంగా కేడీసీసీబీ ద్వారా పెద్ద ఎత్తున రు ణాలను మంజూరు చేస్తున్నామని, బ్యాంకు సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించా రు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ. 42.28 కోట్ల లాభాలను కేడీసీసీబీ ద్వారా ఆర్జించి, కృష్ణాజిల్లా స హకార కేంద్ర బ్యాంకు దేశంలో 5 వ అతిపెద్ద బ్యాంకు గా గుర్తింపు పొందిందన్నారుఈ కార్యక్రమంలో కేడీసీ సీబీ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, సర్పంచ్ పెసరమల్లి సురేష్, సొసైటీ చైర్మన్ మంచాల చంద్రశేఖర్, పాము లపాటి రమేష్, గుడివాడ సాంబశివరావు, రవి కిరణ్ రెడ్డి, బుచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు .



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 30, జూన్ 2023

## ఓట్ల కోసం బిజెపి హిందూత్వ కార్డు

వచ్చే ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికలలో విజయం సాధించడం కష్టమని నరేంద్ర మోడీకి, బిజెపి కి బాగానే అర్థమవుతున్నది. గత రెండు మూడు నెలలుగా చోటుచేసుకున్న ఘటనలు అందుకు నిదర్శనం. పుల్వామా ఘటనపై మాజీ గవర్నర్, బిజెపి జాతీయ ఆఫీస్ బేరర్ సత్యపాల్ మాలిక్ వెల్లడించిన అంశాలను మొదలుకొని...ప్రభుత్వాన్ని విమర్శించేవారి ఖాతాలను బ్లాక్ చేయని పక్షంలో ట్విటర్‌ను మూసేస్తామని మోడీ ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడిందన్న వార్తల వరకు ... ఇదే అంశాన్ని తెలియచేస్తున్నాయి. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలలో ఘోర పరాజయం తన విజయాన్ని పునరావృతం చేయగలదన్న బిజెపి విశ్వాసాన్ని దెబ్బతీసింది. అందుకే వచ్చే ఎన్నికల్లో బిజెపి పెద్దఎత్తున మతం పేరుతో ప్రజలను చీల్చేందుకు ప్రయత్నిస్తుందని పలువురు రాజకీయ పరిశీలకులు, నేతలు అంచనా వేస్తున్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఘటనలు వారు వేసిన అంచనా నిజమేనని నిరూపిస్తున్నాయి. ఉత్తరాఖండ్, మహారాష్ట్ర, బీహార్‌లలో మతపరమైన ఉద్రిక్తతలను సృష్టించి, ప్రజలలో చీలికలు పెంచేందుకు ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి నాయకత్వం ప్రయత్నిస్తున్నాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికలలో గెలవడానికి మతపరమైన ఉద్రిక్తతలు రెచ్చగొట్టడం మినహా మరో మార్గం లేదన్న నిర్ణయానికి ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి వచ్చాయని అర్థంచేసుకోవాలి. మోడీ బొమ్మతో మాత్రమే లోక్‌సభ ఎన్నికల్లో గెలవలేమని, కొత్త వ్యూహాలు అవసరమని ఆర్‌ఎస్‌ఎస్ దినపత్రిక 'ఆర్గనైజర్' పేర్కొనడాన్ని మరచిపోరాదు. అంటే ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిలు ఉద్దేశపూర్వకంగానే మత ఘర్షణలు, అల్లర్లు సృష్టిస్తున్నాయని అర్థంచేసుకోవాలి. ఉత్తరప్రదేశ్ లోని ముజఫర్‌నగర్‌లో మాదిరిగా పెద్ద ఎత్తున మత ఘర్షణలుగా కాకుండా...చిన్న చిన్న మత ఘర్షణలను వ్యాప్తి చేసి జనాభాను మత ప్రాతిపదికన విభజించి మెజారిటీ హిందూ ఓట్లను కూడగట్టాలన్నది బిజెపి పన్నాగం. ఉత్తరాఖండ్‌లో గత రెండు వారాలుగా జరుగుతున్న సంఘటనలు భారత రాజ్యాంగానికి, అందులో పేర్కొన్న లౌకికవాదానికి, ప్రజాస్వామ్యానికి, స్వేచ్ఛకు విరుద్ధమైనవి. పద్నాలుగేళ్ల హిందూ బాలిక కిడ్నాప్‌తో కేసు మొదలైంది. బాలికను కిడ్నాప్ చేసిన మోటార్ సైకిల్ మెకానిక్ జితేంద్ర సైనీని, పురోలా వ్యాపారి ఉబైద్ ఖాన్‌ను అరెస్టు చేశారు. ఈ ఘటనను 'లవ్ జిహాద్'గా చిత్రీకరించి పురోలా లోని సంఘ్‌పరివార్ శక్తులు ముస్లింల వేట ప్రారంభించాయి. బాలికను అపహరించేందుకు ప్రయత్నించిన ఇద్దరు యువకుల్లో ఒకరు హిందువు అయినప్పటికీ 'లవ్ జిహాద్'గా వర్గీకరించి రాజకీయ లబ్ధి పొందేందుకు సంఘ్ పరివార్ ప్రయత్నిస్తోంది.'ముస్లింలు లేని ఉత్తరాఖండ్' అనే అత్యంత ప్రమాదకరమైన నినాదాన్ని ఇక్కడి సంఘ్ పరివార్ లేవనెత్తుతోంది. ఇక్కడ లవ్ జిహాద్‌ను 'వాణిజ్య జిహాద్'గా ప్రచారం చేస్తోంది. వ్యాపార రంగంలో హిందువులు మాత్రమే సరిపోతారు, ముస్లింలు లేదా ఇతర మతాల వారు అవసరం లేదనే నినాదం ఉత్తరాఖండ్ నుండి వస్తోంది.రాజధాని డెహ్రాడూన్ నుండి 140 కి.మీ దూరంలో ఉత్తర కాశీకి సమీపంలో ఉన్న ఒక చిన్న పట్టణం పురోలా. ఇది కేవలం 5000 మంది జనాభా ఉన్న నగర పంచాయతీ. ఇక్కడ దాదాపు 650-700 చిన్న, పెద్ద దుకాణాలు ఉన్నాయి. వాటిలో 45 మాత్రమే ముస్లింలవి. ఇక్కడ ముస్లింలు 200 లోపే ఉన్నారు. ప్రస్తుతం వారిని ఖాళీ చేయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. వీరిలో ఎక్కువ మంది యాభై ఏళ్లకు పైగా అక్కడే నివసిస్తున్నారు. 'దేవభూమి రక్షా అభియాన్' అనే హిందూత్వ సంస్థ ఈ నెల పదిహేనవ తేదీలోగా ముస్లిం వ్యాపారస్తులందరినీ ఖాళీ చేయాలని నోటీసు జారీ చేసింది. 42 మంది ఇప్పటికే ఖాళీ చేశారు. ఏడుగురైతే అన్నీ సర్దుకుని పురోలా నగరానికి వీడ్కోలు పలికినట్లు మీడియా కథనాలు చెబుతున్నాయి. మరికొందరు డెహ్రాడూన్, సమీప పట్టణాల్లోని బంధువుల ఇళ్లలో భయంతో జీవిస్తున్నారు. ముస్లిం దుకాణాలపై నల్ల గీతలతో గుర్తించి సోదాలు చేసి ధ్వంసం చేసినట్లు నివేదికలు ఉన్నాయి.ఇతర మతాల వారు బిజెపి తో అంటకాగితే సంఘ్ పరివార్ దాడుల నుంచి తప్పించుకోవచ్చని ఎవరూ అనుకోవద్దన్న సందేశాన్ని కూడా ఉత్తరాఖండ్ పంపుతోంది. 2017లో బిజెపి అధికారంలోకి రాగానే పురోలాలో బట్టల వ్యాపారి సాహిద్ మాలిక్ బిజెపిలో చేరారు. బిజెపి మైనారిటీ మోర్చా నాయకుడయ్యాడు. అయితే, సంఘ్ పరివార్ ముస్లిం వ్యాపారులను ఖాళీ చేయించాలని నిర్ణయించినప్పుడు, సాహిద్ మాలిక్ ప్రాణాలను కాపాడుకోవడానికి తన దుకాణాన్ని మూసివేసి పురోలా నుండి పారిపోవాల్సి చ్చింది. మణిపూర్‌లో క్రైస్తవ బిజెపి మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లకు సంఘ్ పరివారీయులే నిప్పు పెట్టారు. కేరళలో బిజెపి కి దగ్గరవ్వాలని తహతహలాడుతున్న వారికి ఇది గుణపాఠం కావాలి.బిజెపి చర్యలను వ్యతిరేకిస్తే ముస్లింలకు అనుకూలమన్న అపవాదును మోయాల్సి వస్తుందని కాంగ్రెస్ నేతలు మౌనంగా ఉంటున్నారని 'న్యూస్ క్లిక్' వార్తా కథనం పేర్కొంది. పురోలా లోని ముస్లిం వ్యాపారులను తొలగించడానికి సంబంధించి కాంగ్రెస్ ఏమాతం స్పందించలేదని ఆ కథనం చెబుతోంది. ఉత్తరాఖండ్‌లో 'లవ్ జిహాద్', 'ట్రేడ్ జిహాద్' మాత్రమే కాకుండా 'మజర్ జిహాద్' (ల్యాండ్ జిహాద్) కూడా మొదలైంది. ఇప్పటికే 325 మసీదులను అనధికార భూమిలో ఏర్పాటు చేశారంటూ బుల్డోజర్లతో కూల్చివేశారు. వెయ్యికి పైగా అక్రమ మసీదులు ఉన్నాయని, వాటిని కూల్చివేస్తామని బిజెపి ప్రభుత్వం చెబుతోంది. అంటే రాష్ట్రంలో ముస్లింలు ఏ విధంగానూ జీవించలేని పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ హయాంలోనే ఈ అక్రమ మసీదులు వచ్చాయని బిజెపి ఆరోపిస్తోంది. అయితే దీనిపై స్పందించేందుకు కూడా కాంగ్రెస్ సిద్ధంగా లేదు. ఇది కాంగ్రెస్ మెతక హిందుత్వ ధోరణిని తెలియజేస్తోంది. గుజరాత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల మాదిరిగానే ఉత్తరాఖండ్ కూడా హిందూ మత ప్రయోగశాలగా మారుతోంది. 2024లో మోడీ మళ్లీ అధికారంలోకి వస్తే హిందూ రాష్ట్ర ప్రకటన ఉంటుందనడానికి ఇదొక స్పష్టమైన సంకేతం.మహారాష్ట్రలో కూడా ఆర్‌ఎస్‌ఎస్-బిజెపి గ్రూపు ఉద్దేశపూర్వకంగానే మత ఘర్షణలు సృష్టిస్తోంది. ఔరంగజేబు, టిప్పు సుల్తాన్‌లను కొనియాడుతూ కొందరు సోషల్ మీడియాలో చేసిన పోస్టులను సాకుగా చూపి కొల్హాపూర్, బీడ్, అహ్మద్‌నగర్‌లలో మతపరమైన ఉద్రిక్తతలు సృష్టించాయి. మూడు నెలల్లో ఎనిమిది నగరాల్లో మత ఘర్షణలు జరిగాయి. మరోవైపు ఇలాంటి విధ్వంసాలను అరికట్టాల్సిన ప్రభుత్వం ప్రజలను వీధిన పడేస్తూ ఉద్రిక్తతలను పెంచే ప్రయత్నం చేస్తోంది. మహారాష్ట్ర హోం శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న దేవేంద్ర ఫడ్నవిస్ ప్రకటనను దీనికి ఉదాహరణగా చెప్పుకోవచ్చు. రాష్ట్రంలో అల్లర్ల వాతావరణం నెలకొనడానికి కారణం ఔరంగజేబు వారసులు ఇంకా ఇక్కడ వుండడమేనని ఫడ్నవిస్ పేర్కొన్నారు. దీనినిబట్టి అల్లర్లు సృష్టించేందుకు సంఘ్ పరివార్ పన్నిన పథకమే ఇదని రుజువైంది.'గత కొన్ని నెలలుగా రాష్ట్రంలో జరుగుతున్న అనేక సంఘటనలు మతతత్వ దూకుడును మరింతగా ఉధృతం చేసేందుకు ఒక పథకం ప్రకారం ప్రయత్నిస్తున్నట్టుగా వుందని ఈ నెల 12వ తేదీన 'ది హిందూ' దినపత్రిక మొదటి పేజీలో రాసిన ప్రత్యేక కథనంలో పేర్కొంది. చిన్నచిన్న ఘటనలను ప్రస్తావిస్తూ సామాన్యుల జీవనం అగమ్యగోచరంగా మార్చే యత్నాలు జరుగుతున్నాయని ఆ పత్రిక పేర్కొంది.

# పుతిన్‌పై కిరాయి సేన విఫల తిరుగుబాటు - సమాధానం లేని ప్రశ్నలు !




తిరుగుబాటుకు తగినంత మద్దతు లభించకపోవటం, వ్యాగ్నర్ దళంలోని కొందరు కమాండర్లు కూడా సిద్ధం కాలేదని వార్తలు వచ్చినందున నేత తోక ముడిచినట్లు చెబుతున్నప్పటికీ ఎక్కడా మిలిటరీ ఎందుకు ప్రతిఘటించలేదు, విఫలమైన తరువాత అణచివేయకుండా పుతిన్ రాజీకి ఎందుకు అంగీకరించాడు? ఒకవేళ శిక్షిస్తే ఇతర కిరాయి దళాలు తన పట్టు నుంచి జారతాయని భావించారా? పుతిన్ ఒక బూర్జువా, వ్యాగ్నర్ కంపెనీని పెంచి పోషించటంలో అతగాడేమీ తక్కువ తినలేదు. పశ్చిమ దేశాలు చెబుతున్నట్లు పుతిన్-రక్షణ మంత్రి- మిలిటరీ అధికారుల మధ్య నిజంగానే సంబంధాలు సజావుగా లేవా? 'పుతిన్ మీద కాదు నా తిరుగుబాటు' అని చెబుతున్న ప్రిగోజిన్ ఎవరి మీద కుట్రకు తెర లేపినట్లు ?ఇరవై రెండు సంవత్సరాల పాటు రష్యాలో తిరుగులేని అధినేతగా ఉన్న వ్లదిమిర్ పుతిన్ నాయకత్వానికి తొలిసారిగా వ్యాగ్నర్ కిరాయి సాయుధ మూక రూపంలో విఫల సవాలు ఎదురైంది. ఒక్క తూటా కూడా పేలకుండా తిరుగుబాటు ముగిసినప్పటికీ పుతిన్ బలహీనత వెల్లడైంది. తన లక్ష్యం పుతిన్‌ను అధికారం నుంచి తొలగించటం కాదని, తిరుగుబాటు నేత ఎవగెనీ ప్రిగోజిన్ సోమవారంనాడు ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. ఈ ఉదంతానికి సంబంధించి అనేక ప్రశ్నలకు సమాధానం లేదు. దీని గురించి ఊహించిందే అన్నట్లుగా పశ్చిమ దేశాల స్పందన ఉంది. మాస్కోను పట్టుకుంటామంటూ ఉక్రెయిన్ లోని రష్యా ఆధీనంలోని ప్రాంతాల నుంచి బయలు దేరిన ఈ ప్రైవేటు దండు (పిఎంసి) జూన్ 24 శనివారం నాడు ఒక్క తూటాను కూడా పేల్చకుండానే సరిహద్దులోని రష్యా నగరమైన రోస్టోవ్ అన్ డాన్‌లోని మిలిటరీ కేంద్రాన్ని స్వాధీనం చేసుకొన్నది. అక్కడి నుంచి మాస్కో నగరానికి 360 కిలోమీటర్ల దూరంలో ఉండగా (కొన్ని వార్తల ప్రకారం రెండు వందల కిమీ) నాటకీయ పరిణామాల మధ్య తన దళాలు వెనక్కు తిరుగుతున్నట్లు, తిరిగి ఉక్రెయిన్‌లో పోరు జరుగుతున్న ప్రాంతాలకు వెళ్లాలని వ్యాగ్నర్ కంపెనీ అధిపతి ఎవగెనీ ప్రిగోజిన్ ప్రకటించాడు. రష్యా మిత్రదేశమైన బెలారస్ అధినేత అలెగ్జాండర్ లుకషెంకో మధ్యవర్తిత్వంలో కుదిరినట్లు చెబుతున్న రాజీ మేరకు వ్యాగ్నర్ దళం, దాని అధిపతి మీద ఎలాంటి విచారణ ఉండదు. దళాలు తిరిగి ఉక్రెయిన్‌లో ఉన్న ప్రాంతానికి వెళతాయి. అధిపతి ప్రిగోజిన్‌కు బెలారస్ ఆశ్రయం కల్పిస్తుంది. వ్యాగ్నర్ దళాలు తమ వద్ద ఉన్న ఆయుధాలను వెంటనే అప్పగిస్తే వారి మీద ఎలాంటి విచారణ ఉండదు. తిరుగుబాటులో పాల్గొనని వారిని మిలిటరీ కాంట్రాక్టు దళంలో సర్దుబాటు చేస్తారు. జులై ఒకటవ తేదీలోగా వారు దరఖాస్తు చేసుకోవాలి. రాజీ వార్త వెలువడిన కొద్ది గంటల్లోనే స్వాధీనం చేసుకున్న రోస్టోవ్ నగరం నుంచి వ్యాగ్నర్ దళం వైదొలిగింది. ప్రిగోజిన్ శుక్రవారం నాడు ఒక ప్రకటన చేస్తూ అవసరం లేకున్నా ఉక్రెయిన్ మీద పుతిన్ పోరుకు దిగాడని, దాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించాడు. తమ దళాల మీద రక్షణ మంత్రి సెర్గీ షోయిగు ఆదేశాల మేరకు రాకెట్లు, హెలికాప్టర్లు, ఫిరంగులతో మిలిటరీ దాడి చేసి రెండువేల మందిని హతమార్చినట్లు ఆరోపించాడు. తమ తిరుగుబాటుకు కారణం ఇదే అని చెప్పాడు. షోయిగుతో భేటీ తరువాత సైనిక దళాల చీఫ్ వాలెరె గెరాసిమోవ్ తమ దండు మీద దాడులకు ఆదేశించినట్లు ఆరోపించాడు. ఈ ఆరోపణను మిలిటరీ తిరస్కరించింది. ఉక్రెయిన్ లోని బఖుమత్ పట్టణాన్ని స్వాధీనం చేసుకోవటంలో వ్యాగ్నర్ దళం కీలకపాత్ర పోషించింది. అంతకు ముందు దేశ పౌరులనుద్దేశించి టీవీలో మాట్లాడిన పుతిన్ తిరుగుబాటును వెన్నుపోటుగా, విద్రోహంగా వర్ణిస్తూ దీనివెనుక ఉన్న వారిని శిక్షించాలని చెప్పాడు. ఈ కారణంగా ఉక్రెయిన్‌పై మిలిటరీ చర్య ఆగదన్నాడు. తిరుగుబాటు ప్రారంభం కాగానే బెలారస్ నేత లుకషెంకో ఒక ప్రకటన చేస్తూ పుతిన్‌కు మద్దతు ప్రకటించాడు. మరో ప్రైవేటు దండు చెచెన్ దళాల నేత కదరివ్ కూడా ఉక్రెయిన్‌లో ఉన్న మూడు వేల మంది తమ వారిని వ్యాగ్నర్ దళం మీద పోరుకు పంపుతున్నట్లు చెప్పాడు. వ్యాగ్నర్ దళాలు వస్తున్న మార్గంలో అనేక చోట్ల తనిఖీ కేంద్రాలు, భారీ ఎత్తున రష్యన్ మిలిటరీ సాయుధ శకటాలను రంగంలోకి దించారు, మాస్కో చుట్టూ భద్రతను పటిష్టం కావించారు. అరవై రెండు సంవత్సరాల ప్రిగోజిన్ ఒక నేరగాడు. పదేళ్ల పాటు జైలులో ఉండి విడుదలైన తరువాత ఆహార సరఫరా కాంట్రాక్టరు అవతారమెత్తాడు. ఆ క్రమంలో పుతిన్ వంట వాడని ఎగతాళి చేసేంతగా దగ్గరయ్యాడు. మిలిటరీ అధికారులతో సంబంధాలు పెట్టుకొని వారి మద్దతుతో జైళ్లలోని నేరగాళ్లు, నిరుద్యోగులను చేరదీసి వ్యాగ్నర్ కంపెనీ పేరుతో కిరాయి సాయుధ దళాన్ని ఏర్పాటు చేశాడు. మిలిటరీ అందచేసిన ఆయుధాలు, నిధులతో లిబియా, సిరియా తదితర దేశాల్లో అమెరికా వినియోగించిన ఐఎస్ కిరాయి మూకలను ఎదుర్కొనేందుకు పని చేశాడు. దాని కొనసాగింపుగానే ఉక్రెయిన్ లోని డాన్‌బాస్ ప్రాంతంలో ఉక్రెయిన్ మిలిటరీతో తలపడి ఆ ప్రాంతాలను పట్టుకోవటంలో, క్రిమియాను స్వాధీనం చేసుకోవటంలో కూడా కీలక పాత్ర పోషించాడు. 2016 ఎన్నికల్లో డోనాల్డ్ ట్రంప్‌కు వ్యతిరేకంగా కొంత మందితో కలసి సామాజిక మాధ్యమంలో ప్రచారం చేసినట్లు కూడా వెల్లడైంది. తమ దగ్గర పాతిక వేల మంది ఉన్నట్లు ప్రిగోజిన్ ప్రకటించాడు. మరో పాతిక వేల మంది కలుస్తారని, తిరుగుబాటులో కలసి వచ్చే వారందరినీ కలుపుకుంటామన్నాడు. తాము ఎందుకోసమైతే బయలు దేరామో అది ముగిసిన తరువాత మాతృదేశాన్ని కాపాడుకొనేందుకు తిరిగి వస్తామని చెప్పాడు. రక్షణ మంత్రి దేశాన్ని, పుతిన్‌ను కూడా తప్పుదారి పట్టించాడన్నాడు. కిరాయి మిలిటరీ ఒక పెద్ద దేశంలో విఫల కుట్రకు పాల్పడటం ఇదే ప్రథమం. ప్రపంచంలో ఇలాంటి సంస్థలు 16 వేల వరకు ఉన్నట్లు అంచనా. వీటిలో ఓడలు, గనులు, చమురు బావుల వంటి వాటికి సాయుధ కాపలాతో పాటు ఎవరు డబ్బులిస్తే వారి తరపున ఇతర దేశాలు మీద యుద్ధాలు చేసేందుకు కూడా జనాలను పంపుతాయి. కొంతమంది వర్ణించినట్లు పురాతన వృత్తులలో రెండవదిగా కిరాయి మిలిటరీ ఉంది. అధికారికంగా లేదా అనధికారికంగా మన దేశంతో సహా దాదాపు అన్ని దేశాలూ పిఎంసిలను కలిగి ఉన్నాయి. వివిధ దాడుల్లో అమెరికా సైనికులు మరణించటంపై తలెత్తిన నిరసన కారణంగా గడచిన మూడు దశాబ్దాలుగా అమెరికా కిరాయి మూకలను రంగంలోకి దించుతోంది. దీంతో సైనికుల మరణాలను తగ్గించుకోవచ్చు, పౌరుల నుంచి నిరసనలు ఉండవు. నిరంతరం మిలిటరీని పోషించాలంటే ఖర్చుకూడా ఎక్కువ.

రాబోయే రోజుల్లో అధికారిక మిలిటరీ బదులు ఇలాంటి వారితోనే యుద్ధాలు జరిగే అవకాశాలు లేకపోలేదని నిపుణులు చెబుతున్నారు. 1990 దశకంలో ప్రతి 50 మంది మిలిటరీ సిబ్బందికి ఒకరు కాంట్రాక్టు ప్రైవేటు మిలిటరీ ఉండగా ఇప్పుడు పదికి ఒకరు ఉన్నట్లు అంచనా. ఆయుధాలతో పాటు పిఎంసిల నిర్వహణ పెద్ద లాభసాటి వ్యాపారంగా మారింది. లాటిన్ అమెరికాలో పోలీసుల కంటే కిరాయి సిబ్బంది ఎక్కువగా ఉన్నారని చెబుతున్నారు. 1990లో అమెరికా త్రివిధ దళాల్లో 21 లక్షల మంది సిబ్బంది ఉండగా ప్రస్తుతం 14 లక్షలకు కుదించారు. ఆఫ్ఘనిస్తాన్‌లో అధికారిక మిలిటరీ కంటే ఇలాంటి కిరాయి దళాలనే అమెరికా ఎక్కువగా దింపింది. అక్కడ అమెరికా 14 లక్షల కోట్ల డాలర్లు ఖర్చు పెట్టగా మూడో వంతు ప్రైవేటు మిలిటరీ కాంట్రాక్టర్లకే వెళ్లింది. 2001లో 140 బిలియన్ డాలర్లు చెల్లించగా 2019 నాటికి 370 బి. డాలర్లకు పెరిగింది. ఇరాక్ మీద దాడి చేసిన అమెరికా, దాని మిత్ర దేశాలు కూడా అదే చేశాయి. కొన్ని కంపెనీలు పిఎంసి కంపెనీల పేరుతో స్టాక్ మార్కెట్లో వాటాలను కూడా అమ్ముతున్నాయి. సిరియా ప్రభుత్వాన్ని కూలదోసేందుకు అమెరికా పిఎంసిలను రంగంలోకి దింపగా వాటిని ఎదుర్కొనేందుకు రష్యా కూడా వ్యాగ్నర్ వంటి కంపెనీలను మోహరించింది. చమురు సంపదలున్న అరేబియా దేశాలు ఇలాంటి వాటిని పెద్ద ఎత్తున వినియోగిస్తున్నాయి. ఎమెన్ వంటి చోట్ల అదే జరిగింది. లాటిన్ అమెరికాలో నిరంకుశ పాలకులు ఇలాంటి దళాలతో ప్రతిపక్షాల నేతలు, ఇతరుల మీద దాడులు, హతమార్చటం వంటి దారుణాలకు పాల్పడ్డారు. ఇప్పటికీ కొనసాగుతోంది. ఆఫ్రికాలో చాలా దేశాలు వాగర్‌తో కాంట్రాక్టు కుదుర్చుకున్నాయి. ఏ ప్రైవేటు మిలిటరీ చరిత్రను చూసినా వారి వెనుక ప్రస్తుత, రిటైర్డు మిలిటరీ అధికారులు ఉంటారు. వారికి శిక్షణ ఇచ్చేది కూడా వారే. ప్రపంచ మిలిటరీ చరిత్రను చూసినపుడు క్రీస్తుపూర్వం నుంచి తరువాత కూడా కిరాయి సైనికుల ప్రస్తావన, వినియోగం కనిపిస్తుంది. ఆసియా దేశాలపై దండెత్తిన అలెగ్జాండర్ సేనలో ఐదువేల మంది వరకు ఉన్నారని చరిత్రకారులు చెప్పారు. అతన్ని ఎదుర్కొన్న పర్షియా మిలటరీలో పది వేల మంది గ్రీకులు ఉన్నారు. మన దేశంలోని పాలకులు కూడా కొందరు గ్రీకులను తెచ్చుకున్నట్లు వారిని యవనులుగా వర్ణించినట్లు చరిత్రలో ఉంది. రోమ్ పాలకులు తమ సామ్రాజ్యాన్ని కాపాడుకొనేందుకు, దానిపై దాడులు చేసేందుకు ఇతర దేశాలూ కూడా వేలాది మంది కిరాయి బంట్లను సమకూర్చుకున్నాయి. చైనా యుద్ధ ప్రభువులు కూడా ఇరుగుపొరుగు దేశాలకు చెందిన వారిని కిరాయికి తెచ్చుకున్నారు. ఇక వర్తమాన అంశానికి వస్తే వాగర్ కంపెనీ నేత తిరుగుబాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు అమెరికా గూఢచారులు పసిగట్టి జోబైడెన్‌కు సమాచారమందించినట్లు అమెరికా మీడియా పేర్కొన్నది. ఈ సమాచారం పుతిన్‌కు ఎందుకు అందలేదు అన్నది ప్రశ్న. ఒక వేళ తెలిసి ఉంటే తగిన జాగ్రత్తలతో రోస్టోవ్ నగరంలోని మిలిటరీ కేంద్రం వద్ద భద్రతా చర్యలెందుకు తీసుకోలేదు? అనేక ప్రశ్నలకు ప్రస్తుతం సమాధానాలు లేవు. తమకు చెల్లించాల్సిన మొత్తాలకు కోత పెట్టారని విమర్శించినట్లు, దళాన్ని మిలిటరీ ఆధీనంలో ఉంచేందుకు వాగర్ తిరస్కరించినట్లు వార్తలు వచ్చినప్పటికీ జాగ్రత్తలు తీసుకోలేదు. నాటో నేతలతో ప్రిగోజిన్ సంబంధాల్లో ఉన్నట్లు కుట్ర తరువాత కొన్ని సూచనలు వెలువడ్డాయి. ఉక్రెయిన్‌పై అవసరం లేకున్నా దాడికి దిగినట్లు పుతిన్ మీద ఆరోపణే అందుకు నిదర్శనం. మూడు వారాలుగా జరుపుతున్న ఎదురు దాడుల్లో ఉక్రెయిన్ భారీగా నష్టపోతున్నట్లు వార్తలు వస్తున్న తరుణంలో తిరుగుబాటు జరిగింది. తిరుగుబాటు ఆశ్చర్యం కలిగించలేదన్నట్లుగా అమెరికా, పశ్చిమ దేశాల స్పందన ఉంది. బెలారస్ నేత లుకషెంకోతో వ్యాగ్నర్ యజమాని జరిపిన రాజీ చర్చల్లో రష్యా రక్షణ మంత్రి షోయిగు, సైనిక అధికారి వాలెరీ గెరాసిమోవ్‌ను తొలగించేందుకు, వ్యాగ్నర్ దళాన్ని ఆఫ్రికా పంపేందుకు అంగీకరించినట్లు నిర్ధారణ కాని వార్తలు వచ్చాయి. ప్రిగోజిన్‌పై దేశద్రోహ విచారణ కొనసాగుతుందని కూడా సోమవారం నాడు కొన్ని వార్తలు పేర్కొన్నాయి. తిరుగుబాటుకు తగినంత మద్దతు లభించక పోవటం, వ్యాగ్నర్ దళంలోని కొందరు కమాండర్లు కూడా సిద్ధం కాలేదని వార్తలు వచ్చినందున నేత తోక ముడిచినట్లు చెబుతున్నప్పటికీ ఎక్కడా మిలిటరీ ఎందుకు ప్రతిఘటించలేదు, విఫలమైన తరువాత అణచివేయకుండా పుతిన్ రాజీకి ఎందుకు అంగీకరించాడు? ఒకవేళ శిక్షిస్తే ఇతర కిరాయి దళాలు తన పట్టు నుంచి జారతాయని భావించారా? పుతిన్ ఒక బూర్జువా, వ్యాగ్నర్ కంపెనీని పెంచి పోషించటంలో అతగాడేమీ తక్కువ తినలేదు. పశ్చిమ దేశాలు చెబుతున్నట్లు పుతిన్-రక్షణ మంత్రి- మిలిటరీ అధికారుల మధ్య నిజంగానే సంబంధాలు సజావుగా లేవా? 'పుతిన్ మీద కాదు నా తిరుగుబాటు' అని చెబుతున్న ప్రిగోజిన్ ఎవరి మీద కుట్రకు తెర లేపినట్లు? ఏం జరుగుతోంది, ఏం జరగబోతోంది? ప్రస్తుతానికి సశేషమే.

## వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ద్వారా దేశంలోని అన్ని రైలు విద్యుద్ధీకరణ గల రాష్ట్రాలకు సేవలు



హైదరాబాద్: 46 వందే భారత్ ఎక్స్ ప్రెస్ ద్వారా దేశంలోని అన్ని రైలు విద్యుద్ధీకరణ గల రాష్ట్రాలకు సేవలుచేరుతున్నాయి.వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు సెమీ–హై–స్పీడ్ రైలు అత్యాధునిక ప్రయాణీకుల సౌకర్యాలు మరియు తగ్గినప్రయాణ సమయంతో రైలు ప్రయాణ అనుభవం కలిగించే రీతిలో స్టేట్ అఫ్ ది ఆర్ట్ గా నిలిచింది. గౌరవప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ న్యూ ఢిల్లీ మరియు ఉత్తరప్రదేశ్లోని వారణాసి మధ్య మొదటి వందేభారత్ఎక్స్ప్రెస్ను జెండా ఊపి ప్రారంభించారు. 'మేక్–ఇన్–ఇండియా' స్ఫూర్తిని ప్రదర్శిస్తూ, ఈ స్వదేశీ ఇంజనీరింగ్రైలు సెట్ చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో తయారు చేస్తుంది. 2016లో 1వ రైలు వికాస్ శివర్లో స్వదేశీ సెమీ హైస్పీడ్ రైలు సెట్లను తయారు చేయాలనే ఆలోచన వచ్చింది. ఈ ప్రాజెక్ట్ 2017 మధ్యలో ప్రారంభమైంది. ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ చెన్నై, 2018లో ట్రైన్–18ని తయారుచేసింది, ఇది భారతదేశపు మొదటి సెమీ– హై–స్పీడ్ రైలు. సెట్, కేవలం 18 నెలల్లో. ICF (18 నెలలు అంటే 2018 నాటికి) నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసే సమయం మరియు గడువును సూచించడానికి రైలుకు ట్రైన్–18 అనిపేరు పెట్టారు. డిసెంబర్ 2వ తేదీన ట్రైన్–18 కోటా–సవాయి మాధోపూర్ సెక్షన్లో గంటకు 180 కి. మీ వేగపరిమితిని కలిగివుంది జనవరి 2019లో, మేడ్–ఇన్–ఇండియా హోదాను గుర్తిస్తూ, భారతీయ రైల్వేలుస్వదేశీంగా తయారు చేసిన రైలు – 18కి వందే భారత్ ఎక్స్ప్రెస్ అని పేరు పెట్టడం జరిగింది. 15 ఫిబ్రవరి2019న,న్యూఢిల్లీ మరియు వారణాసి మధ్య మొదటి వందేభారత్ ఎక్సప్రెస్ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీప్రారంభించారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 46 వందే భారత్ ఎక్స్ప్రెస్ సేవలు మెరుగైన ప్రయాణాలను నడుపుతున్నాయి. మొత్తం 24 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలను కలుపుతూ, వందే భారత్ ఎక్స్ప్రెస్ ఫ్లీట్ ఇతర రైళ్లతోపోల్చితే సగటున గంట ఆదా చేసే దాని సమయాన్ని ఆదా చేసే ఫీచర్ కారణంగా ఎప్పటికప్పుడు పెరుగుతూవస్తోంది. గరిష్టంగా గంటకు 160 కి. మీ వేగా పరిమితి వరకు అనుమతించదగిన వేగంతో, ఇది వేగవంతమైనవేగా వృద్ధిని అందిస్తుంది. వందే భారత్ ఎక్స్ప్రెస్ అది నడుస్తున్న మార్గంలో అత్యంత వేగవంతమైనప్యాసింజర్ రైలు. 1 ఫిబ్రవరి 2022న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో మెరుగైన ఇంధన సామర్థ్యంమరియు ప్యాసింజర్ రైడింగ్ అనుభవంతో 400 కొత్త తరం వందే భారత్ రైళ్లను అభివృద్ధి చేసి తయారుచేస్తామని ప్రకటించారు. జూలై 2022 నాటికి, 102 వందే భారత్ రైళ్ల తయారీకి టెండర్ ఇవ్వబడింది. 200 వందే భారత్ రైళ్ల కోసం మరొక టెండర్ను కుడా విడుదల చేశారు. గమ్యస్థానాల అంతటా ఎలక్ట్రిఫైడ్ రైల్ నెట్వర్క్లపై 46 రైలు సేవలు నడుస్తాయి. రైల్ నెట్వర్క్ విద్యుదీకరించబడిన తర్వాత అవి త్వరలో మిగిలి ఉన్న కొన్ని రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలలో తమదైన ముద్ర వేస్తాయి. 28 జూన్ 2023నాటికి, విద్యుదీకరించబడిన రైలు నెట్వర్క్లను కలిగి ఉన్న అన్ని రాష్ట్రాలు వందే భారత్ ఎక్స్ప్రెస్ సేవను కలిగిఉన్నాయి మరియు భారతీయ రైల్వేలు 100% ఎలక్ట్రిఫైడ్ బ్రాడ్ గేజ్ నెట్వర్క్ ను సాధించడానికి మిషన్ మోడ్లో వేగంగాకదులుతున్నాయి. విద్యుద్ధీకరణ మరియు ఎప్పటికప్పుడు పెరుగుతున్న రైలు నెట్వర్క్ విస్తరణ తర్వాతభారతదేశంలోని మిగిలిన కొన్ని రాష్ట్రాలు త్వరలో వందే భారత్ కనెక్టివిటీని కలిగి ఉంటాయి. వందే భారత్ ఎక్స్ ప్రెస్ ప్రారంభమైనప్పటి నుండి ప్రయాణికుల నుండి మంచి ఆదరణ పొందింది . 01.04.2022–21.06.23 మధ్య కాలంలో దేశవ్యాప్తంగా నడుస్తున్న వందే భారత్ రైళ్లలో 100% ఆక్యుపెన్సీ రేటు దీనికి నిదర్శనం. 2140ట్రిప్పులు చేస్తూ, 2023 ఏప్రిల్ 1వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు వందే భారత్ ఎక్స్ప్రెస్లో 25,20,370 మందిప్రయాణికులు ఎక్కారు. ఇది కాకుండా, అదే కాలానికి పునర్నిర్వచించబడిన బెర్త్ ల సంఖ్య 25,23,538.రోడ్డు మరియు వాయు రవాణాతో పోల్చితే, వందే భారత్ దాని సమర్థవంతమైన కనెక్టివిటీకి ప్రసిద్ధి చెందింది. విమానప్రయాణంతో పోలిస్తే ఇది మరింత పొదుపుగా ఉంటుంది. ఇది సౌకర్యవంతమైన/డైనమిక్ ధరలను కలిగి ఉంటుంది ప్రత్యక్ష విమానాలు లేని మార్గాల్లో అందుబాటులో ఉంటుంది. ఇది కూడా సమయం ఆదా చేసే ఎంపిక, విమానం ఎక్కేముందు విమానాశ్రయంలో అదనపు సమయం (సుమారు 45 నిమిషాలు) ఉండకూడదు. ఇది తక్కువ శబ్దం లేని ప్రయాణ అనుభవంతో సమయాన్ని ఆదా చేసే మోడ్ మరియు ట్రాఫిక్ జామ్లు ఇతర ఛార్జీలు(టోల్ ఛార్జీలు, రాష్ట్ర రవాణా పన్ను, మొదలైనవి) లేకుండా, దీనితో పాటుగా, హాట్ ఆర్బోర్డ్ అందించబడేరుచికరమైన భోజనం తిప్పగలిగే కుర్చీలు రోడ్డు మార్గాల రవాణా విధానంతో పోలిస్తే ప్రయాణ సౌకర్యాన్ని పెంచుతాయి. అదనంగా, వందే భారత్ ఎక్స్ప్రెస్ ప్రీమియం ఫీచర్ల శ్రేణిని కలిగి ఉంది. ఇది ఇంధన సమర్థవంత మరియు తక్కువకార్బన్ ఫుట్ ప్రింట్తో పర్యావరణ అనుకూలత కలిగి వుంది. ప్రయాణీకులు తమ ప్రయాణాల్లో సుందరమైన వీక్షణలనుఆస్వాదించవచ్చు. కోచ్లలో వినోదం కోసం ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్లు, ప్రతి సీటుకు మొబైల్ ఛార్జింగ్ సాకెట్లు,ఆటోమేటిక్ ప్లగ్ డోర్లు మరియు కోచ్లలో డైరెక్ట్ డిఫ్యూజ్ లైటింగ్ ఉన్నాయి. భద్రతను దృష్టిలో ఉంచుకుని,సురక్షితమైన ప్రయాణాన్ని నిర్ధారించడానికి ఈ రైలు సెట్లు కవాచ్ సిస్టమ్ అమర్చబడి ఉంటాయి. టచ్–ఫ్రీ టాయిలెట్ సిస్టమ్లు క్లీనర్ మరియు మరింత వనరులతో కూడిన యూనిట్లు ఎనేబుల్ చేస్తాయి. ఇది ప్రయాణీకులసౌకర్యాన్ని పెంచుతుంది. ఇవి దివ్యాంగులకు అనుకూలమైన కోచ్లు, సాఫీగా సాగిపోవడానికి మరియు మొత్తం అనుభవాన్ని మరింత కలుపుకొనిపోయేలా చేయడానికి బ్రెయిలీ వ్యవస్థను కలిగి ఉంటాయి.ప్రయాణీకుల నుండి అనుభవాలు మరియు ప్రశంసలతో ప్రయాణాలు అత్యంత ప్రశంసించబడ్డాయి. వ్యాపారవేత్తలుమాత్రమే కాకుండా భక్తులు కూడా వివిధ ప్రధాన నగరాలకు అతుకులు లేని కనెక్టివిటీ ద్వారా ప్రయోజనం పొందారు. దీనితో, తిరుపతి, షిర్డీ, అజ్మీర్ మొదలైన అనేక గమ్యస్థానాలకు మతపరమైన పర్యాటకం పుంజుకుంది.

# వైసీపీ నేతలు నోరు అదుపులో ఉంచుకోవాలి



నరసాపురం, జూన్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) :వైసీపీ కౌన్సిలర్ బర్రె జయరాజు మరియు చిల్లర నాయకులు తమ నోరును అదుపులో పెట్టుకుని మాట్లాడాలని తమ పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ ను మరొకసారి వ్యక్తిగతంగా దూషిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని పలువురు జనసేన పార్టీ నాయకులు హెచ్చరించారు. స్థానిక నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ నాయకులు ఆకుల వెంకటస్వామి, తిరుమాని సీతామహాలక్ష్మి, వాతాడి కనకరాజు, కొల్లాటి గోపికృష్ణ, కౌన్సిలర్లు తోట అరుణ, కొప్పాడ కృష్ణవేణి, భారత సురేష్ తదితరులు మాట్లాడుతూ నరసాపురంలో వారాహి యాత్ర విజయవంతమైన నేపథ్యంలో దానిని జీర్ణించుకోలేని స్థానిక ఎమ్మెల్యే అతని అనుచరులు తమ పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ పై వ్యక్తిగత దూషణలకు దిగడం దిగజారుడు చర్యని వారు ఖండించారు. నరసాపురం నుండి జిల్లా కేంద్రం, వైద్య కళాశాలలను వేరే ప్రాంతాలకు తరలించడంలో స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ఆర్థికంగా ప్రయోజనం పొందారని ప్రజలు అనుకుంటున్నారని అదే విషయాన్ని బొమ్మిడి నాయకర్ ప్రస్తావించగా వైసిపి కౌన్సిలర్ బర్రె జయరాజు నాయకర్ పై వ్యక్తిగత దూషణలకు దిగడం దుర్మార్గమని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు, బర్రె జయరాజులకు దమ్ము ధైర్యం ఉంటే జిల్లా కేంద్రం, వైద్య కళాశాలపై ప్రజలకు సమాధానం చెప్పాలని నియోజకవర్గంలో వారు చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రజలకు శ్వేతపత్రం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. తమ నాయకుడు నాయకర్ ను స్థానికుడు కాదని రౌడీ అని బర్రె జయరాజు విమర్శించడం గురువింద గింజ సామెత గుర్తు చేస్తుందని అన్నారు. కాళ్ల మండలం నుంచి ఆర్థిక వివాదాలు, కేసుల భయంతో పారిపోయి నరసాపురం వచ్చిన బర్రె జయరాజు మాజీ ఎమ్మెల్యే మాధవ నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కాళ్లు పట్టుకుని కేసుల నుంచి బయటపడి ప్రస్తుత ఎమ్మెల్యే ముదునూరికి మూడు కోట్ల రూపాయల ముడుపులు ఇచ్చి తన భార్యకు మునిసిపల్ చైర్మన్ పదవిని కొనుక్కొని ఎమ్మెల్యే అండతో పట్టణంలో నిర్మాణాలు, ఇతర అనుమతుల కోసం వచ్చిన ప్రజల నుండి లక్షలాది రూపాయల లంచాలు గుంజడం, ఇసుక మట్టి అక్రమ రవాణాతో కోట్ల రూపాయల అవినీతికి పాల్పడడం నిజం కాదా? అని వారు ప్రశ్నించారు. బొమ్మిడి నాయకర్ రాజకీయాల్లోకి రాకముందే నియోజకవర్గంలో ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనసుల్లో నిలిచారని అందుకే గత ఎన్నికలలో ఆయనకు ఎమ్మెల్యేకు సమానంగా ఓట్లు పోలయ్యాయని కొత్తపల్లి సుబ్బారాయుడు దయతో కేవలం 3 వేల చిల్లర ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన ముదునూరి కంటే తమ నాయకుడు బొమ్మిడి నాయకర్ కే ప్రజాభిమానం ఉందని ప్రజలు సరైన సమయంలో వైసీపీకి తగిన గుణపాఠం చెప్తారని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు జక్కం బాబ్జి, గంటా కృష్ణ, తోట శ్రీధర్, వెన్నా నరేష్, వలవల సావిత్రి, పిప్పళ్ళ సుప్రజ, పోలిశెట్టి సాంబ, గాధి ఆది బాబు, మాధుం శ్రీనివాస్, వాతాడి రమేష్, ఒడుగు యేసు వల్లభరెడ్డి రామ్ కోటి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



గుడివాడ : బక్రీద్ పర్వదిన వేడుకలను గురువారం పట్టణంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. పట్టణంలోని మసీదుల్లో నిర్వహించిన బక్రీద్ ప్రార్థనలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. బంటుమిల్లి రోడ్డు లోని మియా ఖాన్ (పెద్ద మజీద్), ఈద్గా ప్రాంగణంలో నిర్వహించిన బక్రీద్ ప్రార్థనల్లో వేలాదిగా ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత గురువులు ఖురాన్ సూక్తులు బోధిస్తూ, బక్రీద్ సందేశాన్ని తెలియజేశారు. బక్రీద్ వేడుకల్లో భాగంగా ప్రపంచ శాంతి, మానవాళి శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించామని మత గురువులు తెలియజేశారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ ముస్లిం సోదరులు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.



బక్రీద్ సందర్భంగా పేదలకు భోజనం అందచేసిన జనసేన ఆర్కె

స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులో బక్రీద్ పండగ సందర్భంగా ఆకలితో ఉన్న పేదలకు జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) అధ్వర్యంలో భోజనం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్కె మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ నాయకులకు సోదర సోదరీమణులందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు షేక్ మీరాషరీఫ్, నూనె అయ్యప్ప, దివిలి సురేష్, చరణ్ తేజ్, భాగి సుమంత్, శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే పెంచిన విద్యుత్ చార్జిలు తగ్గించాలి: సిపిఐ జిల్లా ఇన్‌చార్జి కర్యదర్శి తాతయ్య




గుడివాడ : పెంచి విద్యుత్తు చార్జిలను వెంటనే తగ్గించాలని సిపిఐ జిల్లా ఇన్చార్జి కార్యదర్శి తాటిపర్తి తాతయ్య కోరారు గురువారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద సిపిఐ నియెజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు అధ్వర్యంలో విద్యుత్ చార్జిలు తగ్గించాలని నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి తాతయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల అప్పులు చేస్తున్న సరిపోవడం లేదన్నారు. విద్యుత్ సర్‌చార్జిలు, ట్రూ అప్‌చార్జిలు వెంటనే రద్దుచేయాలన్నారు. స్మార్టు మీటర్లు ఏర్పాటు చేయాలనే అలోచన వెంటనే విరమించుకోవలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కరంటు చార్జిలు తగ్గించాలనిలేని ప్రక్షంలో ప్రజల పక్షాణ సిపిఐ ప్రతేక్ష పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు పట్టణ ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు దుంపల నాగేశ్వరరావు, మేస్త్రిలు బి.నాగరాజు, ఎం.పద్మారావు, గౌరినాయుడు, జి.దుర్గారావు, బపనయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బిజెపి



గుడివాడ : భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణ ప్రధాన వీధుల్లో కార్మికులు, చిరు వ్యాపారులు, వ్యాపార దుకాణాలకు వద్దకు వెళ్ళి తొమ్మిదేళ్లలో బిజెపి పాలనలో చేసిన సేవ, సుపరిపాలన, అభివృద్ధిపై ముద్రించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామినేని వెంకటకృష్ణ మాట్లాడుతూ కేంద్ర బిజెపి నాయకత్వం ఆదేశాల మేరకు ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. వారం రోజులపాటు ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర అభివృద్ధి, దేశ అభివృద్ధికి నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం చేసిన కృషిని, ప్రతి కుటుంబానికి చేసిన మంచిని ప్రజానీకానికి వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు శలంకాయల లీలాకుమారి, జిల్లా నాయకులు వల్లపర్ల వెంకటేశ్వరరావు, నాయకుల సూరే లక్ష్మీనారాయణగాంధీ, శలంకాయంల మురళీకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఫాదర్ లూయిస్‌రాజు సిల్వర్ జూబ్లీ వేడుకలు




గుడివాడ : ప్రజలకు సన్మార్గమైన బోధనలను అందించి వారికి సేవ చేయుటవే గురువుల బాధ్యత అని విజయవాడ మేత్రాసన ఫాదర్లు అన్నారు. గురువారం స్థానిక పామర్రు రోడ్డులోని గుడ్‌మెన్‌పేటలోని అవిలాపూరి చిన్నతెర్జిమ్మ దేవలయంలో (ఆర్‌సిఎం–2) చర్చి విచారణ గురువు పాదర్ మందపాటి లూయిస్‌రాజు సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిధులుగా విచ్చేసిన పలువరు ఫాదర్లు ప్రత్యేక దివ్య బలిపూజను సమర్పించి దైవసందేశాన్ని అందించి గురువుల బాధ్యతలను తెలిపి పాదర్ లూయిస్‌రాజుకు సిల్వర్‌జూబ్లీ శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాథలిక్ గురువులుగా అభిషేక్తులు కావాలంటే 13ఏళ్ళు పాటు కఠోర దీక్షను పాటించాలన్నారు. గురువుల బాధ్యత విశ్వాసులు తెలిపే ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా ఆలకించి వారికి మంచి బోధనలు అందించటమన్నారు. గుడివాడ విచారణ గురువు లూయిస్‌రాజు తన 25 ఏళ్ళ గురువు జీవితంలో ఎన్నో ఆటుపోట్లను తట్టుకుంటూ ప్రజలకు ఎన్నో దైవ సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూ దైవ సందేశాలను అందిస్తూ ప్రజామన్ననలను పొందారన్నారు. ఆయన విధులు నిర్వహించిన ప్రతి చోట ప్రజల అభిమానాన్ని చూరగొన్నారన్నారు. అనంతరం పాదర్ లూయిస్‌రాజ్‌ను గురువులు, మఠకన్యలు, కౌన్సిల్ సభ్యులు, మరియదళ సభ్యులు, ఉపదేశకులు, యూత్‌సభ్యులు, సంఘపెద్దలు, క్రైస్తవ విశ్వాసులు, తదితరులు పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే బలరామ్

చీరాల, జూన్ 29, ప్రజాపాలన : చీరాల మున్సిపల్ పరిధి 7వ వార్డులో,యాతం ఆనందరావు సతీమణి యాతం మరియమ్మ ఇటీవల మరణించగా, వారి ఇంటికి వెళ్లి,వారి కుటుంబ సభ్యులను, చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణ మూర్తి పరామర్శించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలి పారు. శ్రీ సత్యసాయి హైస్కూల్ మేనే జింగ్ డైరెక్టర్ సుఖవాసి హను మంతరావు దశదిన కర్మకు, హాజరైయ్యా రు. హనుమంతరావు చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హను మంతరావు కుటుంబసభ్యులను పరామర్శిం చారు. ఎలక్ట్రికల్ ఈ.ఈ.కాజా సూర్య ప్రకాష్ సతీమణి కాజాసుశీల ఇటీవల మరణించగా, వారింటికి వెళ్లి సూర్య ప్రకాష్ ని పరామర్శించా రు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కౌన్సిలర్ యాతం జ్యోతి, మేరీ బాబు, సునీల్, క్రాంతి, కీర్తి వెంకట్రావు, బత్తుల అనిల్, కంపా అరుణ్, తదితరులు ఉన్నారు.

## ఈనెల 30న జరిగే విద్యుత్ చార్జిల పెంపు నిరసనను విజయవంతం చేయండి - వామపక్షనాయకులు



గుడివాడ : ప్రజలపై పెను భారం అయిన విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా జూన్ 30వ తేదీ వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని వామపక్ష నాయకులు గుడపాటి ప్రకాష్‌బాబు, ఆర్‌సిపి రెడ్డిలు పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో వామపక్ష నాయకులు విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 30వ తేదిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ గుడివాడ నాగవరప్పాడు లోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

# బస్సు యాత్రలా కాదు...ఈవెంట్స్ ను తలపిస్తున్న పర్యటనలు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 29. (ప్రజాపాలన ప్రతినిధి): మండలంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో లేకపోయినా నాయకులు మాత్రం వర్గాలంటూ పార్టీలో చీలికలు తెస్తున్నారని పార్టీ వీరాభిమానులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో నరసరావుపేట, నియోజకవర్గంలో నకరికల్లు మండలం పార్టీకి కంచుకోటగా ఉండేది.కానీ నేడు వేల మెజారిటీతో వెనకబడి యున్నదని వారు ఆందోళన చెందుతున్నారు. కానీ నాయకులలో ఏ మాత్రం వెనపడి పోయామన్న ఆలోచన లేకుండా పోయింది.దీనికి తోడు వర్గాలంటూ పార్టీ ఆవిర్భావం నుండి కరడుగట్టిన తెదేపా వాదులను దూరం చేసేలా వారి ప్రవర్తన ఉందని బహిరంగంగానే కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.కార్యకర్తలు పార్టీ పట్ల అంకితభావంతో పని చేద్దామన్న ఈ వర్గాల కుమ్ములాటలో విలువ లేకుండా పోతుందని ఆవేదన చెందుతున్నారు.గ్రామాలలో పెత్తనాలు వెలగబెడుతున్న వారు అతను ఆ వర్గం ఇతను ఈ వర్గం అంటూ ముద్ర వేసి పార్టీ కార్యక్రమాలకు పిలువకుండా అవమానపరుస్తున్నారంటూ పార్టీ విధేయులు గోడు వెల్లబోసుకొంటున్నారు. మండలంలో ఎంతో బలమైన,నమ్మకమైన, నిజాయితీ గల క్యాడర్ ఉన్నా దానిని పార్టీకి అనుకూలంగా మార్చుకోవడంలో మండల నాయకత్వం పూర్తిగా విఫలమైందని కార్యకర్తలు మనోవేదన చెందుతున్నారు. సత్తెనపల్లి నియోజకవర్గ ఇంచార్జిగా కన్నా లక్ష్మీనారాయణను అధిష్టానం ప్రకటించగా కొంతమంది కొత్తవారు వచ్చారు అది మంచి పరిణామమే.కానీ కొంత మంది కావాలని వర్గాలంటూ క్యాడర్ ను పార్టీకి దూరం చేస్తున్నారని,కన్నా లక్ష్మీనారాయణ కూడా వారి ఆలోచనలకు అనుగుణంగా ఉంటున్నారా?లేదా అందరిని కలుపుకుపోతారా? అనే మీమాంసలో కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.పార్టీ ఆవిర్భావం నుండి సేవలందించిన కొంతమంది నాయకులు ఈ వర్గాల విభేదాలతో సామాన్య కార్యకర్తలా మొక్కుబడిగా పార్టీ కార్యక్రమాలకు హాజరు వేసుకొని వెళ్ళిపోతున్నారు. కొంతమంది మాత్రం నాయకులు వచ్చినప్పుడు వారితో ఫోటోలకు ఫోజులిచ్చి గ్రౌండు లెవల్ లో మాత్రం ఎటువంటి పని చేయకుండా బడాయిలకు పోతున్నారని నాయకులు కూడా వారినే నమ్ముతున్నారని పార్టీ కార్యకర్తలు బాధను వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది పేరు చెప్పటానికి ఇష్టపడని వారు మాట్లాడుతూ పార్టీని అంటిపెట్టుకుని ఉన్నవారికి తెలుగుదేశం పార్టీలో న్యాయం జరగదని వాపోతున్నారు. జరుగుతున్న పరిణామాలు చూసి అసలు నియోజకవర్గంలో పార్టీ మరళా గెలుస్తుందా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే మండలంలో పార్టీ మైనస్ లో ఉందని గత వైభవం వస్తుందా? లేదా? అని భయపడుతుంటే ఇప్పుడు ఈ వర్గాల కుమ్ములాటలో నియోజకవర్గంలో కూడా మరళా పార్టీ గెలుస్తుందా అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వీటిన్నటికి తోడు నియోజకవర్గంలో సుడిగాలిలా తిరుగుతూ అందరిని కలుపుకు పోతూ కోడెల శివప్రసాద రావు తనయుడు శివరామ్ దూసుకుపోతున్నాడు.ఇంటింటికి కోడెల పోగ్రాంతో అందరిలో తన పట్ల వారికి సానుభూతి కలిగేలా పనులు చేసుకుపోతున్నాడు. అడిగిందే తడవుగా ఆర్థిక సహాయాలు చేస్తూ వారికి నేనున్నానంటూ భరోసా కలిగిస్తున్నారు.పార్టీ ఆవిర్భావం నుండి పెద్దాయన పార్టీకి, ప్రజలకు చేసిన సేవలను,ఆయన చేసిన అపార అభివృద్ధిని చెపుతూ నియోజకవర్గ ప్రజలలో కోడెల కుటుంబం పట్ల సానుభూతి ఆలోచనలు కలిగేలా చేస్తున్నారు. ఇలా ఎవరికి వారు ఎవరి దారి వారిదంటూ పోతుంటే అధిష్టానం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వేచిచూద్దాం అనే దోరణిలోనే ఉండటం ఏమిటని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు.అటు కోడెల శివరామ్ ఇటు కన్నా లక్ష్మీనారాయణ ఇద్దరూ నియోజకవర్గంలో మాకు అండగా ఉండాలని క్యాడర్ ను కోరుతుంటే మేము ఎలా స్పందించాలి? వారికి ఏమి సమాధానం చెప్పాలి? అంటూ వారు వాపోతున్నారు.ఒక ప్రక్క దశాబ్దాల పాటు పరిచయం,అడిగిందే తడవుగా అభివృద్ధి పనులు చేసి అందరి హృదయాలలో శాశ్వత స్థానం పొందిన కోడెల వారసుడు.ఒక ప్రక్క పార్టీ అధిష్టానం నియమించిన కన్నా లక్ష్మీనారాయణ ఉన్నారు.దీనితో ఎటు వెళ్ళాలి. ఎవరికి మద్దతు ఇవ్వాలి అంటూ తలలు బాదుకోవాల్సిన పరిస్థితి మాది అని నకరికల్లు మండల తెలుగుదేశం పార్టీ తమ్ముళ్ళు అంటున్నారు. జరుగుతున్న పరిణామాలతో కొంతమంది రాజకీయాలకు దూరంగా ఉంటే మంచిదనే అభిప్రాయంలో ఉండగా మరికొందరు చూద్దాం అధిష్టానం ఇరువురికి రాజీ చేసి పార్టీకి పూర్వవైభవాన్ని తెస్తారా? లేక క్యాడర్ ను దూరం చేసుకుంటారా? అనే ఆలోచనలతో ఉన్నారు. ఒకవైపు కోడెల వరకు మరోవైపు కన్నా వర్గంతో సత్తెనపల్లి రాజకీయం వేడెక్కుతున్న కార్యకర్తల మాత్రం ఎటు వెళ్లలేక అయోమయంగా ఉన్నారు. ఈ వర్గ పోరాటాల మధ్య వైఎస్ఆర్సిపి ఎక్కువ బలపడుతుందనేది స్థానికల అభిప్రాయం. పిల్లి పోరు పిల్లి పోరు పిట్ట తీర్చినట్టుగా వర్గ పోరాటాలు మధ్య ఎవరు వర్గ పోరు తీరుస్తారు వేచి చూడాలి.

## త్యాగనిరతికి ప్రతీక బక్రీద్

**బక్రీద్ ప్రార్థనలో పాల్గొన్న మంత్రి అంబటి**



సత్తెనపల్లి:ప్రజాపాలన :త్యాగనిరతతోపాటు మనోవాంఛ, స్వార్థం, అసూయ, రాగద్వేషాలను కూడా విడిచిపెట్టి మానవతను వెదజల్లాలన్నదే బక్రీద్ పండుగలో ఆంతర్యమని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. గురువారం బక్రీద్ పర్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేసి,ఏడాదంతా మీ కుటుంబాల్లో నూతన శోభ సంతరించాలని, అల్లా దయవల్ల సుభిక్షంగా రాష్ట్రం ఉండాలని ఆకాంక్షించారు. పట్టణానికి చెందిన వందల సంఖ్యలో ముస్లిం సోదరులు క్రమశిక్షణతో ప్రార్థనలు నిర్వహించారు. మంత్రి అంబటి తో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు, పట్టణ కన్వీనర్ సహారా మౌలాలి, ముస్లిం సంఘ పెద్దలు, ప్రజాప్రతినిధులు ,కౌన్సిలర్లు స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు

## చిట్టివలస, హైస్కూల్ టెన్త్ క్లాస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జూన్ 29: కార్యక్రమం మన మిత్రుడు ఆసపు భవాని ప్రసాద్ కుమార్తె కుందన శ్రీ పుట్టినరోజు సందర్భంగా కొత్తపేట అలంక వీధిలో గల ఒక నిరుపేద కుటుంబానికి భవాని ప్రసాద్ వారి ఆర్థిక సహాయంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ప్రెసిడెంట్ వర్మ గారు, వైస్ ప్రెసిడెంట్ హేమ, గౌరవ సలహాదారులు గోవాడ సురేష్, సెక్రటరీ సుబ్బారావు, జాయింట్ సెక్రెటరీ పిట్ట రఘు శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కంబపు శీను, సభ్యులు వై ప్రతాప్ సింగ్, సునీల్ కుమార్ సమంత, రెడ్డి నానాజీ, ఆసపు భవాని ప్రసాద్ పాల్గొన్నారు ఇంత మంచి కార్యక్రమం మన గ్రూప్ తరపున నిర్వహించిన మన భవాని ప్రసాద్ కి మన 92 కుటుంబం తరపున అభినందనలు తెలుపుకుంటున్నాము

## రొంపిచర్ల మండలం రామిరెడ్డిపాలెం గ్రామాల్లోని డొంకలు, పొలాల రోడ్లకు అభివృద్ధికి శ్రీకారం



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 29. (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట నియోజకవర్గం లోని రొంపిచర్ల మండలం రామిరెడ్డిపాలెం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ రైతులు విన్నపం మేరకు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మరియు నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చొరవతో రైతులు, పార్టీ నాయకుల సహకారం తీసుకుని %జుశ%-130 చైన్ మిషన్ ద్వారా పొలాలు, డొంక రోడ్ల, అభివృద్ధి కార్యక్రమంలోని భాగంగా రామిరెడ్డిపాలెం గ్రామ సర్పంచ్ ఇండెం శ్రీనివాసరెడ్డి , పాలూరి పేరిరెడ్డి, రాజనాల పోలిరెడ్డి ఆధ్వర్యంలో మొత్తం 4 రోడ్లు, 4 కి.మీ మేరకు గ్రామంలో అభివృద్ధి చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో రామిరెడ్డిపాలెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, సర్పంచులు, గ్రామ పెద్దలు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి భగవద్గీత పారాయణం



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు:తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలం కుమారదేవం లో ప్రతీ ఏకాదశి కి ఇంటింటికి గీతాపారాయణం కార్యక్రమంలో భాగంగా వంకా వెంకటేశ్వరరావు,ఉప్పులూరి లక్ష్మీ అద్వర్యంలో ఈరోజు తొలిఏకాదసి పర్వదినం సందర్భంగా గ్రామంలో మారిశెట్టి సత్యనారాయణ ఇంటిదగ్గర శ్రీకృష్ణ భజన మండలి వారిచే భవద్గీత లోని పద్దెనిమిది అధ్యాయాలు పారాయణము చేసినారు,ఈసందర్భంగా వంకా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మన దేశంలో హిందూ ధర్మం నా నాటికి సన్నగిల్లిపోతుంది,ఇతి హాసగ్రంథాలైన రామాయణం, మహాభారతం ఈనాడు తెలియని పిల్లలు ఉన్నారు అంటే అర్థం చేసుకోవచ్చు ప్రతి హిందువు వారి పిల్లలకి హిందూ ధర్మం గురించి బోధించి మన సాంప్రదాయం, సంస్కృతి గురించి చిన్నప్పటి నుండీ తెలియచేసి దేశభక్తి ని పెంపొందించాలని కోరుతున్నాను అన్నారు.

## జగన్ ప్రభుత్వంలో దళితులకు భద్రత కరువు



భీమవరం, జూన్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) : దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ తన ప్రభుత్వ హయాంలో దళితులు, గిరిజనుల భద్రత గాలిలో దీపంగా మారిందని పశ్చిమగోదావరి జిల్లా తెదేపా అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి విమర్శించారు. గురువారం స్థానిక తెదేపా జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులు, గిరిజనులపై తీవ్రస్థాయిలో నేరాలు జరుగుతుంటే నియంత్రించాల్సిన పోలీసులు ప్రభుత్వానికి కొమ్ము కాస్తున్నారని అన్నారు. వైసీపీ మంత్రులు ఎస్సీ, ఎస్టీలకు మేలు చేస్తున్నామని ప్రకటనలు గుప్పిస్తున్నారని రాష్ట్రంలో దళితులపై ప్రతిరోజూ దాడులు, అరాచకాలు, హత్యలు జరుగుతున్నా జగన్ నిర్లక్ష్యం వహించడం తన చేతకాని పరిపాలనకు నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు ఎద్దు యేసుపాదం మాట్లాడుతూ జగన్ అధికారం చేపట్టిన తర్వాత ఎస్సీ, ఎస్టీ మహిళలపై 233 అత్యాచారాలు జరిగాయని, గంజాయి మద్యం వాడకంతో వైసీపీ మూకలు ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు మాత సురేష్ బాబు మాట్లాడుతూ కాకినాడ ఎమ్మెల్సీ అనంతబాబు దళితుడైన తన డ్రైవర్ సుబ్రహ్మణ్యంను దారుణంగా హతమార్చి ఇంటికి పార్సిల్ తీసుకువచ్చినా జగన్ ప్రభుత్వం బాధిత కుటుంబానికి న్యాయం చేయలేదని ఆవేదన చెందారు. పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాళ్ళ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కరోనా సమయంలో మాస్కులు సరఫరా చేయలేదని డాక్టర్ సుధాకర్ ను అత్యంత కిరాతంగా హతమార్చింది జగన్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. ఈసమావేశంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు, పార్టీ సీనియర్ నాయకులు మెరగాని నారాయణమ్మ, వెంద్ర శ్రీనివాస్, మెంటే గోపి, పాల శ్రీరామదాసు, పామర్తి వెంకటరామయ్య, బొక్కా సూరిబాబు, జంపన ధనరాజ్, చల్లబోయిన గోవింద్, బొక్కా శ్రీనివాస్, పడమట సోమేశ్వరరావు, పాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా రాష్ట్ర గౌడ కమిటీలో జంపన



భీమవరం, జూన్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశంపార్టీ బీసీ గౌడ సాధికార సమితి రాష్ట్రసభ్యునిగా భీమవరం పట్టణానికి చెందిన జంపన ధనరాజు నియామకాన్ని జిల్లా పార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి ప్రకటించారు. తన నియమకానికి సిఫార్సు చేసిన తోట సీతారామలక్ష్మిని జంపన ధనరాజు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ధనరాజు మాట్లాడుతూ గౌడ సాధికార సమితి రాష్ట్ర సభ్యునిగా నియమించిన బిసి ఫెడరేషన్ అధ్యక్షుడు కొల్లు రవీంద్ర, అచ్చంనాయుడు, నారా లోకేష్, చంద్రబాబులకు ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసేవరకు అవిశ్రాంత పోరాటం చేస్తానన్నారు. ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ పదవులు పొందిన నాయకులు ఫ్లెక్సీలకు, కుర్చీలకు పరిమితం కాకుండా తెదేపా బలోపేతానికి పనిచేస్తూ రానున్న ఎన్నికలలో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు మెరగాని నారాయణమ్మ, వెంద్ర శ్రీనివాస్, ఎద్దు ఏసుపాదం, ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, గూడూరి సుబ్బారావు, మెంటే గోపి, పాల శ్రీరామదాసు, పామర్తి వెంకటరామయ్య, బొక్కా సూరిబాబు, చల్లబోయిన గోవింద్, మాత సురేష్ బాబు, యాళ్ళ వెంకటేశ్వరరావు, బొక్కా శ్రీనివాస్, పడమట సోమేశ్వరరావు, పాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వలి ఆధ్వర్యంలో ఆక్యుపంక్చర్ వైద్య శిబిరం




నరసాపురం, జూన్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) : కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో పట్టణంలోని 7వ వార్డులో ఆయన నివాసం వద్ద జూలై 1వ తేదీ శనివారం ఉచిత ఆక్యుపంక్చర్ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు కొవ్వలి ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ప్రతి నెల మొదటి శనివారం కబాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో తల, మెడ, మడమ, మోకాళ్ళు తదితర దీర్ఘకాలిక నొప్పులు, వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రముఖ ఆక్యుపంక్చర్ వైద్యులు, కొవ్వలి ఫౌండేషన్ నిర్వాహకులు కొండా శ్రీధర్ ఆక్యుపంక్చర్ ఉచిత వైద్యం ద్వారా ఉపశమనం కల్పిస్తున్నారు. నరసాపురం పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొవ్వలి రామ్మోహన్ నాయుడు కోరారు. మరిన్ని వివరాలకు తమ ఫోన్ నెంబర్ 9849304430 ను సంప్రదించాలని ఆయన సూచించారు.

## పాలిటెక్నిక్ విద్యార్థినికి రూ.5 వేలు వితరణ



సత్తెనపల్లి ప్రజాపాలన : పేదరికం, సమాజంలో ఎవ్వరూ సహకరించక పోయినా పట్టుదలతో చదివిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జై భీమ్ భారత్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్లి పేర్కొన్నారు. నూజివీడు పాలిటెక్నిక్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న గుంటి పూజితకు గురువారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి జై భీమ్ భారత్ పార్టీ కార్యాలయంలోలి జరిగిన ఆర్థిక సహాయ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేదరికమైనప్పటికీ అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ అంబేద్కర్ వలే లక్ష్య సాధనకై కృషి చేయాలని ఆయన సూచించారు. గతేడాది కొంత నగదు ఇచ్చామని ఇప్పుడు అలాగే వచ్చే యేడాది కూడా తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని చెప్పారు. అనంతరం అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని రూ.5,000 నగదు ను విద్యార్థినికి అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాతంగి సుధాకరరావు, జడ కమల్ కుమార్, మహంకాళి వెంకట్రావు, మాలపాటి దేవరాజ్, మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు గుంటూరు ఆశీర్వాదం, పట్టణ అధ్యక్షులు కూచిపూడి జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతుల చంటి బాబు శంకుస్థాపన



రాజపూడి: రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో కొత్తగా శాంక్షన్ అయిన-బ్లాక్ లెవెల్ పబ్లిక్ హెల్త్ యూనిట్ నూతన భవనానికి జగ్గంపేట నియోజక వర్గ శాసన సభ్యులు జ్యోతుల చంటి బాబు శంకుస్థాపన చేసినారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుచు గ్రామాల్లో ఉన్న ప్రజలకు వైద్య సౌకర్యాలు పూర్తి స్థాయి లో అందుబాటు లో తెచ్చే క్రమం లో భాగం గా ఈ యూనిట్ ను శాంక్షన్ చేసినట్లు తెలియజేసారు .అనంతరం ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన గర్భిణి స్త్రీ లకు పండ్లు పంచినారు .ఈ కార్యక్రమం లో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గౌ.శ్రీ అత్తులూ రి నాగబాబు ,జడ్ పి టి సి సభ్యురాలు శ్రీ మతి ఒమ్మి భిందు మాధవి రఘురాం, రాజపూడి గ్రామ సర్పంచ్ భుసాల విష్ణు మూర్తి , వెంగయ్యమ్మ పురం గ్రామ సర్పంచ్ చల్లా కుమారి సత్తి బాబు .జగ్గంపేట ఏ ఎం సి చైర్మన్ , జనపరెడ్డి సుబ్బారావు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె .వసంత కుమార్ తహసిల్దార్ శ్రీ మతి బి . శ్రీదేవి ,ఏ. పి .ఎం . ఎస్. ఐ. డి .సి . ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్. కె . విజయ భాస్కర రెడ్డి , డి .ఇ. రుషీశ్వర రావు , రాజపూడి గ్రామ పెద్దలు ,గ్రామ నాయకులు , ,.రాజపూడి గౌరవ ఎం పి టి సభ్యులు , నంగన శివ నాగేంద్ర గారు , దేవర రాజు మరియు వార్డు సభ్యులు ,జగ్గంపేట గ్రామ ఉప సర్పంచ్ బండారు రాజా,వివిధ గ్రామాల నాయకులు . గౌరవ ప్రజా ప్రతినిధులు-రాజపూడి మెడికల్ ఆఫీసర్ , డా .కె . గౌతమి ,,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.




# అల్ట్రా స్టైలిష్ లుక్ లో సాయి తేజ్ 'బ్రో'

## "ఈ నగరానికి ఏమైంది?" కి అదిరిన రెస్పాన్స్.!

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో విశ్వక్ సేన్ హీరోగా టాలెంటెడ్ ఫిలిం మేకర్ తరుణ్ భాస్కర్ కాంబినేషన్ లో తెరకెక్కించిన చిత్రం "ఈ నగరానికి ఏమైంది?" కోసం తెలిసిందే. మరి ఈ చిత్రం రిలీజ్ అయ్యి నేటితో ఐదేళ్లు కంప్లీట్ చేసుకోవడంతో మేకర్స్ ఫ్యాన్స్ డిమాండ్ మేరకి మళ్ళీ ఈరోజు రీ రిలీజ్ ని ప్లాన్ చేయగా దీనికి క్రేజీ రెస్పాన్స్ అయితే రెండు తెలుగు రాష్ట్రాల్లో వచ్చింది.మరి ఈ చిత్రం రెండు తెలుగు రాష్ట్రాల్లో అయితే మొత్తం 210 స్క్రీన్స్ లో రిలీజ్ చేయగా ఈ అన్నిట్లో కూడా హౌస్ ఫుల్స్ పడినట్టుగా మేకర్స్ చెప్తున్నారు. దీనితో అయితే ఈ చిత్రానికి ఎలాంటి రెస్పాన్స్ వచ్చిందో మెయిన్ గా యూత్ ఎంత ఎగ్జైటెడ్ గా ఉన్నారో అర్ధం చేసుకోవచ్చు. ఇక ఈ చిత్రంలో సిమ్రాన్ చౌదరి హీరోయిన్ గా నటించగా వివేక్ సాగర్ సంగీతం అందించాడు. అలాగే సురేష్ ప్రొడక్షన్స్ వారు ఈ క్లాసిక్ ని నిర్మాణం వహించారు.





పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సాయి ధరమ్ తేజ్ మల్టీస్టారర్ గా నటిస్తున్న చిత్రం బ్రో. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ చిత్రానికి త్రివిక్రమ్ మాటలు అందించారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన పోస్టర్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఇక ఈ సినిమా టీజర్ ను రిలీజ్ చేయడానికి మేకర్స్ ముహూర్తం ఖరారు చేశారు.ఇప్పటికే ఓ మాస్ పోస్టర్ ను రిలీజ్ చేసి టీజర్ అప్డేట్ ఇచ్చిన మేకర్స్.. తాజాగా టైం కూడా ఫిక్స్ చేశారు. జూన్ 29 సాయంత్రం 5.04గంటలకు ఈ సినిమా టీజర్ ను రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అలాగే సాయి తేజ్ కు సంబంధించి ఓ అల్ట్రా స్టైలిష్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఇందులో సాయి బిస్కెట్ కలర్ సూట్ లో సూపర్ గా ఉన్నారు. కంటికి కళ్ళజోడు భుజానికి బ్యాగ్ తగిలించుకొని స్టైలిష్ గా నడుస్తూ కనిపించారు.ఇక ఈ సినిమా ఒరిజినల్ వెర్షన్ లో సముద్రఖని నటించడమే కాదు ఈ సినిమాకు దర్శకత్వం కూడా వహించారు. తమిళంలో సముద్రఖని నటించిన పాత్రలోనే పవన్ కనిపిస్తుండగా.. తంబి రామయ్య అనే మరో కీలక పాత్రలో సాయి ధరమ్ తేజ్ నటిస్తున్నారు. మరో విషయం ఏమిటంటే పవన్.. మరోసారి సముద్రఖనితో పనిచేయనున్నట్లు కూడా తెలుస్తోంది. అయితే ఈసారి రీమేక్ కథతో కాకుండా.. ఓ స్ట్రైట్ స్టోరీతో సినిమా రానుందని అంటున్నారు. దీనికి సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది.ఇక బ్రో సినిమా విషయానికి వస్తే.. రీసెంట్ గా ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ అండ్ టైటిల్ను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్కు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ జీ స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్ను నెట్ ఫ్లిక్స్ సంస్థ భారీ ధరకు దక్కించుకున్నట్లు తెలిసింది.అలాగే శాటిలైట్ రైట్స్ను జీ తెలుగు దక్కించుకుందట. ఇక ఈ సినిమాలో పవన్ సాయితేజ్లతో పాటు కేతిక శర్మ ప్రియా ప్రకాష్ వారియర్ తనికెళ్ళ భరణి బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. భారీ అంచనాల నడుమ వస్తోన్న ఈ




చిత్రాన్ని జులై 27న వరల్డ్ వైడ్గా విడుదల చేస్తున్నారు. దీనికి థమన్ సంగీతం అందిస్తున్నారు.

## "ఇండియన్ 2" రిలీజ్ పై లేటెస్ట్ క్లారిటీ.!




కోలీవుడ్ సీనియర్ స్టార్ హీరో లోకనాయకుడు కమల్ హాసన్ హీరోగా మావెరిక్ దర్శకుడు శంకర్ తో ఇపుడు సెన్సేషనల్ సీక్వెల్ చిత్రం "ఇండియన్ 2" చేస్తున్న సంగతి తెలిసిందే. మరి దర్శకుడు శంకర్ మాత్రమే కాకుండా కమల్ హాసన్ కూడా సినిమా అవుట్ పుట్ విషయంలో సూపర్ కాన్ఫిడెన్స్ గా ఉండగా ఈ సినిమా రిలీజ్ విషయంలో కొన్నాళ్ల నుంచి సస్పెన్స్ నెలకొంది. అయితే ఇప్పుడు ఈ అంశంపై అయితే ఓ తుది క్లారిటీ వినిపిస్తుంది.ఈ చిత్రం ఎట్టి పరిస్థితుల్లో ఫాస్ట్ రిలీజ్ అయితే ఉండకపోవచ్చు అట. మెయిన్ గా ఈ ఏడాదిలో కానీ సంక్రాంతి రిలీజ్ ఉండదనే తెలుస్తుంది. సినిమాకి ఉన్న బ్యాలన్స్ వర్క్ విజువల్స్ ఎఫెక్ట్స్ పనులు పరంగా వచ్చే ఏడాది వేసవిలో ఈ చిత్రం రిలీజ్ కావచ్చని తెలుస్తుంది. దీనితో అయితే ఈ అవైటెడ్ పాన్ ఇండియా సీక్వెల్ వచ్చే ఏడాది సమ్మర్ రేస్ లో రిలీజ్ కానుంది అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి అనిరుద్ సంగీతం అందిస్తుండగా లైకా ప్రొడక్షన్స్ వారు భారీ బడ్జెట్ తో నిర్మాణం వహిస్తున్నారు.

## హిట్ మూవీకి పార్ట్ 2 కన్ఫర్మ్

కమర్షియల్ గా శ్రీ విష్ణు సూపర్ డూపర్ హిట్స్ ను సొంతం చేసుకోలేక పోయినా కూడా నటుడిగా మంచి గుర్తింపు తెచ్చి పెట్టిన పలు సినిమాలను చేశాడు. శ్రీ విష్ణు తాజాగా సమజవరగమన అనే సినిమాలో నటించాడు. ఆ సినిమా విడుదలకు సిద్ధం అయ్యింది. సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా శ్రీ విష్ణు పలు మీడియా సంస్థలకు ఇంటర్వ్యూలు ఇచ్చాడు.మరో వైపు సోషల్ మీడియాలో నెటిజన్స్ తో చిట్ చాట్ చేశాడు. ఆ సందర్భంగా ఒక నెటిజన్ మీరు నటించిన సూపర్ హిట్ మూవీ రాజరాజ చోరా సినిమాకు సీక్వెల్ చేసే ఆలోచన ఏమైనా ఉందా అంటూ ప్రశ్నించాడు. అందుకు శ్రీ విష్ణు



ఆసక్తికర సమాధానం చెప్పి అందరిని సర్ ప్రైజ్ చేశాడు.రాజరాజ చోర సినిమా సీక్వెల్ కాదు కానీ ప్రీక్వెల్ కచ్చితం ఉండబోతుంది అంటూ ప్రకటన చేశాడు. దాంతో మరోసారి రాజ రాజ చోర సినిమా తో శ్రీ విష్ణు ను చూడబోతున్నాం అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. విభిన్నమైన కాన్సెప్ట్ తో వచ్చిన రాజరాజ చోర సినిమా ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేసిన విషయం తెల్సిందే.అందుకే ఆ సినిమాకు పార్ట్ 2 ని తీసుకు రావాలని దర్శకుడు హసిత్ గోలీ మరియు శ్రీ విష్ణు చర్చలు జరుపుతూ వచ్చారు.

ఎట్టకేలకు ఆ సినిమా కోసం స్క్రిప్ట్ వర్క్ రెడీ అయినట్లుగా తెలుస్తోంది. సినిమా కు సీక్వెల్ కంటే కూడా ప్రీ క్వెల్ అయితే బాగుంటుందనే ఉద్దేశ్యంతో కథ ను రెడీ చేసినట్లుగా శ్రీ విష్ణు సన్నిహితుల వద్ద పేర్కొన్నాడు. మొత్తానికి శ్రీ విష్ణు రాజరాజ చోరా సినిమా పార్ట్ 2 కన్ఫర్మ్ అయ్యింది. అది ఎప్పుడు పట్టాలెక్కబోతుంది అనేది త్వరలోనే క్లారిటీ వచ్చే అవకాశాలు ఉన్నాయి.

## న్యూ లుక్ లో అదరగొట్టిన రామ్ పోతినేని

యువ నటుడు రామ్ పోతినేని ప్రస్తుతం బోయపాటి శ్రీను దర్శకత్వంలో ఒక భారీ మాస్ యాక్షన్ పాన్ ఇండియన్ మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. యువ నటి శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీని శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై శ్రీనివాస చిట్టూరి భారీ వ్యయంతో నిర్మస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీ ఫస్ట్ లుక్ టీజర్ ఇప్పటికే రిలీజ్ అయి అందరినీ ఆకట్టుకుంది. విషయం ఏమిటంటే, ఎప్పటికప్పుడు సరికొత్త ట్రెండ్స్ ని ఫాలో అయ్యే హీరో రామ్ తాజాగా న్యూ ట్రెండీ స్టైల్ లుక్ లో అదరగొట్టారు. టోటల్ గా బ్లాక్ ఔట్ ఫిట్స్ తో పాటు గాగుల్స్ కూడా పెట్టుకున్న రామ్ పిక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా రామ్, బోయపాటి ల సినిమా షూటింగ్ ప్రస్తుతం వేగంగా జరుగుతుండగా దీనిని సెప్టెంబర్ 15న గ్రాండ్ గా పలు భాషల్లో అత్యధిక థియేటర్స్ లో రిలీజ్ కానుంది.




## యాత్ర 2.. ప్లాన్ ఎలా ఉందంటే..

వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర నేపథ్యంలో మహి వి రాఘవ దర్శకత్వంలో తెరకెక్కిన యాత్ర ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికి తెలిసిందే. ఈ సినిమాలో మమ్ముట్టి రాజశేఖర్ రెడ్డి పాత్రలో నటించారు. ఆయన పాత్రకి నిండుతనం తీసుకొచ్చారు. 2019 ఎన్నికలలో వైసీపీ సక్సెస్ లో ఈ యాత్ర 2 ప్రభావం కూడా కొంత వరకు ఉందని చెప్పొచ్చు.మరల నాలుగేళ్ల తర్వాత మహి వి రాఘవ యాత్ర 2 మూవీ చేయడానికి సిద్ధం అవుతున్నారు. 2024 ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇప్పుడు యాత్ర 2 సినిమా కొంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సీక్వెల్ లో రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత



జగన్ చేపట్టిన ఓదార్పు యాత్ర అలాగే 2019 ఎన్నికల ముందు చేసిన పాదయాత్ర నేపథ్యంలో కథాంశం ఉంటుందంట.ఇప్పటికే దీనిపై దర్శకుడు మహి వి రాఘవ క్లారిటీ ఇచ్చేశారు. ఇక బాలీవుడ్ యాక్టర్ ప్రతీక్ గాంధీని ఎంపిక చేసినట్లు టాక్ వినిపిస్తోంది.తాజాగా మరో ఇంటరెస్టింగ్ అప్డేట్ యాత్ర 2 గురించి తెరపైకి వచ్చింది. జులైలో ఈ చిత్రాన్ని దర్శకుడు మహి వి రాఘవ స్టార్ట్ చేయబోతున్నారంట. అలాగే మార్చి 2024లో రిలీజ్ చేయడానికి టార్గెట్ గా పెట్టుకున్నట్లు టాక్ వినిపిస్తోంది.ఇప్పటికే క్యాస్టింగ్ అంతా ఖరారైందని తెలుస్తోంది. త్వరలో దీనికి సంబందించిన అఫీషియల్ ఎనౌన్స్ మెంట్ రావడంతో పాటు షూటింగ్ కూడా స్టార్ట్ చేస్తారంట. మహి వి రాఘవ తాజాగా సేవ్ ది టైగర్స్ సైతాన్ వెబ్ సిరీస్ లతో ప్రేక్షకుల ముందుకి వచ్చారు. ఈ రెండు మంచి హిట్ టాక్ సొంతం చేసుకున్నాయి. ఇక ఇప్పుడు టైమ్ దొరకడంతో యాత్ర 2పైన వర్క్ స్టార్ట్ చేస్తినట్లు తెలుస్తోంది. మార్చి 2024లో రిలీజ్ అంటే రానున్న అసెంబ్లీ ఎన్నికల టార్గెట్ గానే ఈ చిత్రాన్ని రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. మరి ముఖ్యమంత్రి జగన్ రియల్ లైఫ్ స్టోరీని తెరపై చూసి ప్రేక్షకులు ఏ మేరకు కనెక్ట్ అవుతారనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.